ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ
జిల్లా వార్తలు

ఆదివారం 31 ఆగస్టు 2025 | 5

తిరు.. తిరు.. గణనాథా!



సామర్లకోట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 12 అడుగుల ఎత్తున్న మట్టి గణనాథుడు

ఫసల్ బీమాకు నేడే ఆఖరి తేదీ

- ఇప్పటికి జిల్లాలో 44,147 దరఖాస్తుల నమోదు
- ప్రకృతి విపత్తుల సమయంలో ఆదుకుంటున్న బీమా

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్‌బీమాయోజనలో చేరేందుకు ఈనెల 31 ఆఖరి తేదీ. ఈనేపథ్యంలో రైతు లు ప్రీమియం చెల్లించి తమపంటలకు రక్షణ కల్పించుకోవాలి. జిల్లాలో ఇప్పటివరకు 28,900 మంది రైతులు 44,147 దరఖాస్తులను నమోదు చేయించుకున్నారు. మొత్తంగా 13,364హెక్టార్ల పంటపొలాలు ఫసల్‌బీమా యోజనలో నమోదయ్యాయి.దీనిలో రుణం తీసుకున్న రైతులు 42,291 దరఖాస్తులను, రుణాలు తీసుకోని రైతులు 1856 దరఖాస్తులను నమోదు చేయించుకున్నారు. రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో ప్రీమియం చెల్లించడంవల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బీమా కంపెనీ నష్టపరిహారం చెల్లిస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో ఏటా అక్టోబరు, నవం బరు, డిసెంబరు నెలల్లో వచ్చే తుఫాన్లవల్ల రైతులు నష్టపోతున్నారు. ఎవరైతే ఫసల్ బీమాలో ప్రీమియం చెల్లిస్తున్నారో ఆయా రైతుల పంటలకు రక్షణ లభిస్తోంది. ఈ సందర్భంగా జిల్లావ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు విజయ్‌కుమార్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించడంపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించామన్నారు.పంటలకు బీమాచేయడంవల్ల రైతులకు భరోసా లభిస్తోందన్నారు.

నిమజ్జనోత్సవాలకు అందరూ సహకరించాలి

- నగర గణేష్ ఉత్సవ సమితి

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):సెప్టెంబర్ 6, 7 తేదీల్లో జిల్లావ్యాప్తంగా జరిగే సామూహిక విగ్రహాల నిమజ్జనోత్సవాలకు అందరూ సహకరించాలని కాకినాడ నగర గణేష్ ఉత్సవసమితి సభ్యులు కోరారు. కాకినాడ సిటీ, రూరల్‌కు సంబంధించి నిమజ్జనోత్సవాలు అధికారులు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే నిర్వహించాలని సూచించారు. కాకినాడ సిటీ ప్రాంతాల్లో జగన్నాథపురం రెండు బ్రిడ్జిల మధ్యవినాయకసాగర్‌గా పిలుస్తున్న ప్రాంగణం(బాలగంగాధర్‌తిలక్ వేదిక), జగన్నాథపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా జెట్టీప్రాంతం.కాకినాడరూరల్‌కి సంబంధించి సూర్యాపేటబీచ్ అధికారులు కేటాయించిన ఈప్రాంతాల్లో మాత్రమే నిమజ్జనోత్సవాలు నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులు దూసర్లపూడి రమణరాజు, ఎనిమిరెడ్డి మాలకొండయ్య తదితరులు కోరారు.

'సూపర్ సిక్స్ సూపర్ హిట్'





సామర్లకోట, తొండంగి మండలాల్లో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న మహిళలు.. హాజరైన ఎమ్మెల్యేలు

జిల్లాలో పలుచోట్ల సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించారు. తుని నియోజకవర్గం తొండంగిలో ఎమ్మెల్యేలు దివ్య, సత్యప్రభతోపాటు మహిళా నేత పావని బస్సులో ప్రయాణించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట మండలంలోను సంబరాలు నిర్వహించగా ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆదివారం ప్రత్యేకం

పాపికొండలు.. చూసొద్దాం..!



పాపికొండలకు హెలీ టూరిజం

- టెండర్లు ఆహ్వానించిన ఏపీటీడీసీ
- హెలీకాప్టర్ నుంచి గోదావరి వీక్షణ
- రాజమండ్రి టూ పాపికొండలు
- బోట్లో వెళ్లి రావాలంటే పది గంటలు
- విమానంలో అయితే అరగంటే

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

చుట్టూ పచ్చని కొండలు..ఆ కొండల మధ్య నుంచి వయ్యారాలు పోతూ సాగిపోయే గోదావరి.. మధ్యలో ఇసుక తిన్నెలు..ఆపక్కనే ప్రకృతి ప్రేమికుల మనసు దోచే అడవులు..ఇలా ఒకటేంటి పాపికొండల నడుమ గోదావరి అందాల గురించి వర్ణించాలంటే మాటలు చాలవు. అయితే వీటిని ఇప్పటి వరకు బోట్ల ద్వారా మాత్రమే వీక్షించి తన్మయం పొందే పర్యాటకులకు త్వరలో ఆకాశం నుంచి సైతం చూసే వీలుగా పర్యాటకశాఖ సన్నాహాలు చేస్తోంది. హెలీ టూరిజంలో భాగంగా హెలీకాప్టర్‌లో పర్యాటకులను తీసుకెళ్లి తీసుకువచ్చేలా కొత్తగా ప్రతిపాదనలు తయారు చేసింది.ఈ మేరకు హెలీటూరిజం..జాయ్ రైడ్ పేరుతో టెండర్లు పిలిచింది. ఆసక్తిగల సంస్థలు రాజమహేంద్రవరం నుంచి పాపికొండలకు హెలీకాప్టర్‌లో పర్యాటకులను తీసుకెళ్లి తీసుకువచ్చేలా ముందుకు రావాలని కోరింది. ఇది గనుక నెరవేరితే త్వరలోనే పాపికొండలను ఎంచక్కా హెలీకాప్టర్‌లో తక్కువ సమయంలో చుట్టి వచ్చేయవచ్చు. ప్రస్తుతం రాజమహేంద్రవరం నుంచి పాపికొండలకు వెళ్లి రావాలంటే పది గంటల వరకు సమయం పడుతోంది. కానీ అరగంట వ్యవధిలోనే ఇలా వెళ్లి వచ్చేయవచ్చు.

టెండర్లు ఆహ్వానం

రాజమహేంద్రవరం నుంచి పాపికొండల వరకు పర్యాటకుల రద్దీ ఆధారంగా హెలికాప్టర్ సర్వీసును అందుబాటులో తేవాలని నిర్ణ యించింది. తాజాగా హెలీటూరిజం కింద టెం డర్లు పిలిచింది. సెప్టెంబరు నాలుగో తేదీలోగా తమ ఆసక్తిని వ్యక్తీకరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని ఏవియేషన్ కంపెనీలను కోరింది.పాపికొండలతో పాటు అరకులోను ఈ సేవ లను ప్రారంభించాలని భావిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళంలో ఈసేవలను అధికా రులు ప్రారంభించారు.పాపికొండలకు హెలీ టూరిజం సేవలు ప్రారంభిస్తే రద్దీ భారీగా ఉం టుందని ఇప్పటికే పర్యాటకశాఖ అంచనాకు వచ్చింది. ప్రస్తుతం బోట్లలో పాపికొండలకు వెళ్లి రావడానికి పది గంటల వరకు సమయం పడుతోంది. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు ఒక రోజు వృథా అవుతోంది. అంతేకాకుండా నీటిలో ప్రయాణం అంటే భయపడేవారు అధికం. గతంలో జరిగాన్ని ప్రమాదాన్ని తలచుకుని పాపికొండల ప్రయాణం మానుకున్నవారెందరో. హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తే అర గంటలోగా పాపికొండలు చుట్టి వచ్చేయవచ్చు. పాపికొండలకు బోట్లు ఆయా తరగతిని బట్టి రూ.వెయ్యి నుంచి రూ.2,500 వరకు వసూలు చేస్తున్నాయి. హెలీకాప్టర్‌కు ఎంత వసూలు చేస్తారనేది ఎంపికైన కంపెనీతో చర్చించి నిర్ణయించనున్నారు. ఇదిలా ఉంటే 2027 జూలై నుంచి గోదావరి పుష్కరాలు మొదలుకానున్నాయి.దీనికి లక్షలాది మంది భక్తులు రానున్నారు. ఈలోగా హెలీ టూరిజం ప్రారంభించి ప్రాముఖ్యతను పెంచితే పుష్కరా లకు వచ్చే భక్తులు,పర్యాటకుల నుంచి హెలీ టూరిజానికి మరింత రద్దీ పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

ఎన్ని అందాలో...

గోదావరి..పాపికొండలు..ఈరెండింటి నడుమ ప్రకృతి అందాలు అన్నీ ఇన్నీ కావు. ప్రకృతి ప్రియుల మనసు దోచే సుందర దృశ్యాలెన్నో ఇక్కడ కనువిందు చేస్తాయి. అందుకే అనేక సంస్థలు గోదారి ఒడ్డున ఇసుక తిన్నెల్లో ప్రత్యేక గుడారాలు నిర్మించి మరీ గోదారి అందాలను అనుభవించేలా ప్యాకేజీలు వసూలు చేసి అలరి స్తున్నాయి. ఎండాకాలం, శీతాకాలంలో అయితే గోదావరి అందాలను వర్ణించడానికి మాటలు చాలవు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాం తాల నుంచి వచ్చే పర్యాటకులు అయితే రాజ మహేంద్రవరం నుంచి పాపికొండలకు బోటు షికారు ఎప్పటికీ మర్చిపోలేరు. ఇప్పుడు ఈ అందాలను బోట్ల ద్వారానే కాకుండా ఆకాశ మార్గాన కూడా హెలీకాప్టర్‌లో చూపించేందుకు పర్యాటకశాఖ సిద్ధమవుతోంది. పర్యాటకులను అలరించేందుకు పర్యాటక శాఖ ఈ మార్గంలో హెలీకాప్టర్‌ను నడిపాలని భావిస్తోంది. తద్వారా మరింత మంది టూరిస్టులను ఆకట్టుకోవచ్చని భావిస్తోంది.

నాలుగు బార్లకే.. లాటరీ విధానంలో ఎంపిక



లాటరీ తీసి బార్ల లైసెన్సుదారులను ఎంపిక చేస్తున్న డీఆర్వో వెంకట్రావు

- దరఖాస్తులు రాకపోవడంవల్ల రెండు బార్లకు వాయిదా
- మరో 11 బార్లకు త్వరలో కొత్త నోటిఫికేషన్
- దరఖాస్తుదారుల నుంచి కొరవడిన స్పందన

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బార్ లైసెన్స్‌లకోసం వచ్చిన దరఖాస్తులను కాకినాడ కలెక్టరేట్‌లో శనివారం లాటరీ విధానంలో ఎంపిక చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు సమక్షంలో లాటరీ విధానంలో దరఖాస్తుదారుల ఎంపిక జరిగింది. మొత్తం 17 బార్లకు నాలుగింటికే దరఖాస్తులు రావడంతో వాటికే లాటరీ తీసి విజేతల పేర్లు ప్రకటించారు. ఇవి నాలుగు కేవలం కాకినాడ నగరంలో ఏర్పాటు చేసే బార్లే కావడం విశేషం. మిగిలిన 13 బార్లలో రెండింటికి ఒక్కొక్క దరఖాస్తు చొప్పున వచ్చాయి. దీనిలో గెజిట్ సీరియల్ నెంబరు 2b/kkd/2, 2b/kkd/6 లకు ఒక్కొక్క దరఖాస్తు రావడంతో వీటిని వాయిదా వేశారు. ఈ రెండు బార్లకు సెప్టెంబరు ఒకటోతేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. సెప్టెంబరు 2వతేదీ ఉదయం 8గంటలకు కలెక్టరేట్‌లో లాటరీ విధానంలో ఎంపిక చేసి బార్ లైసెన్సులు జారీచేస్తారు. నిబంధనల ప్రకారం ఒక్కొక్క బార్‌కు నాలుగేసి దరఖాస్తులు రావాలి. అలా దరఖాస్తులు వచ్చినప్పుడే లాటరీ విధానంలో ఒక్కరికి మాత్రమే బార్‌లైసెన్సును అధికారులు మంజూరుచేస్తారు. మిగిలిన 11 బార్లకు కొత్తగా నోటిఫికేషన్ జారీచేసి దరఖాస్తులను ఆహ్వానిస్తామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ అధికారిణి కృష్ణకుమారి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమ్మా.. నాన్నా.. పిల్లలు.. నన్ను క్షమించండి



శ్రీనివాస్(ఫైల్)

- కుటుంబ కలహాలతో కాకినాడ జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య
- తొండంగి మండలం రావికంపాడు వద్ద రైలు కింద పడి మృతి
- తనను క్షమించాలంటూ సెల్‌ఫోన్‌కు వాట్సాప్ మెసేజ్

మెయిన్‌లో..

శ్రీపాదశ్రీవల్లభుడి వద్ద 1.08లక్షల రుద్రాక్షలతో పూజలు



పిఠాపురంలో శ్రీపాదశ్రీవల్లభుల వద్ద రుద్రాక్షలు నిర్వహించిన పూజలు

పిఠాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీపాదశ్రీవల్లభుల వద్ద కాకినాడకు చెందిన చక్కా కుక్కుటేశ్వరరావు లక్షా ఎనిమిది వేల రుద్రాక్షలతో తయారు చేసిన 926మాలలు ఉంచి పూజలు చేయించారు. వారంరోజులుపాటు ఆలయ ప్రాంగణంలో పారాయణం చేయనున్నారు. అనంతరం శ్రీపాదశ్రీవల్లభుడు, దత్తాత్రేయస్వామి, నృసింహసరస్వతులను ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈవో ఆర్.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఆస్తిపన్ను వసూలుపై కమిషనర్లు దృష్టిసారించాలి

- పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తి పన్నులు వసూలుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిషనర్లకు రాష్ట్ర పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ ఆదేశించారు. తాడిపల్లినుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శనివారం ఆయన పీడీఎంఏ డైరెక్టర్ సంపత్‌కుమార్ కలిసి ఆస్తి పన్ను, నీటి పన్నుల వసూళ్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, జనగణన కోసం వార్డు సరిహద్దుల ఖరారు,అప్కాస్ కార్మికులకు బ్యాంకు ఖాతాలు ప్రారంభం, సేవా స్థాయి సూచికలు, వీధికుక్కల నియంత్రణ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, దోమల నివారణకోసం డ్రోన్ల వినియోగం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలపై బకాయిల వసూలుకు కమిషనర్లు స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత అధికారులతో చర్చించాలని సూచించారు. మొండి బకాయిల వసూలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పన్నులను వసూలు చేయాలని కూడా ఆదేశించారు. క్యాంప్ కార్యాలయం నుంచి కమిషనర్ భావన, అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్ఈపీ వెంకట్రావు, టీపీఆర్వో శైలజ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి స్మార్ట్ రైస్‌కార్డుల పంపిణీ

- కొన్నిచోట్ల సుముహూర్తం పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యేలు
- ఇంకా పలు కారణాలతో రెండురోజులపాటు వాయిదా

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు ఒకటో తేదీనుంచి కొత్త స్మార్ట్‌రైస్ కార్డులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేలు సుముహూర్తం పెట్టుకున్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అయితే శనివారంనుంచి కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగాలి. కొన్నిఅనివార్య కారణాలు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సుముహూర్తం పెట్టుకోవడంవల్ల రెండురోజులు వాయిదా పడింది. వచ్చేనెల ఒకటోతేదీ నుంచి జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రధాన కేంద్రాల్లో ఈ పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాకు 6,36,238 స్మార్ట్ రైస్‌కార్డులు వచ్చేశాయ్. వాటిని ప్రధాన పట్టణాలుతోపాటు గ్రామాల్లో రేషన్‌డిపోలకు చేరవేశారు. ఎమ్మెల్యేలసమక్షంలో సచివాలయం సిబ్బంది, రేషన్‌డీలర్లు వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. కొత్తగా వచ్చిన స్మార్ట్ రేషన్‌కార్డులను కార్డులో అర్హులు ఎవరైనా వచ్చి తీసుకోవాలి. ఈ సందర్భంగా జిల్లాపౌరసరఫరాలశాఖ అధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ వచ్చే నెల 1,2తేదీల్లో కొత్తస్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ అవుతాయన్నారు.ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతిలబ్ధిదారుడికి కార్డులు అందజేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించాలి

- ఎస్పీ బిందుమాధవ్



కాకినాడక్రైం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్లలో పెండింగ్ ఉన్న కేసులను తక్షణం పరిష్కరించాలని ఎస్పీ జి.బిందు మాధవ్ పోలీస్‌అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో శనివారం నెలవారీ నేర సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌ఉన్న వివిధ నేర సంబంధ కేసులు, శాంతి భద్రతల పరిరక్షణ, వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు, కేసుల సత్వర పరిష్కారం గురించి సమీక్షించారు. అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కరావు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్ పాటిల్, ఎస్‌బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై కొనసాగిన దాడులు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): శనివారం కూడా జిల్లావ్యాప్తంగా 42 ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారుల దాడులు కొనసాగాయి. ఐదురోజులుగా మొత్తంగా ఏడు దుకాణాలపై 6ఏ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. యూరియాను ఎంఆర్‌పీ కంటే అధికంగా విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు.

ఉమ్మడి 'తూర్పు' జిల్లాలో కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలువురికి అవకాశం 7

మోక్షమెప్పుడో?


- ఆక్రమణల చెరలో చొల్లంగి వెంకటేశుడి ఆలయ భూమి

కరప, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఆక్రమణల చెరలో ఉన్న కోట్లు విలువ చేసే చొల్లంగి వెంకటేశ్వరస్వామి ఆలయ భూమికి ఇప్పట్లో మోక్షం కలిగే పరిస్థితి కనిపించడంలేదు. దేవదాయశాఖ ఉన్నధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్లతో నేటికీ దేవుడి భూమి ఆక్రమణల చెరలోనే కొట్టుమిట్టాడుతోంది. కరప మండలం పెనుగుదురులో ప్రధాన రహదారిని చేర్చి స్వామికి సర్వేనెంబరు 176/1లో 3.29 ఎకరాల భూమి ఉంది. అర్చకమాన్యం కింద ప్రస్తుత గుడి పూజారులు ఈ భూమిని అనుభవిస్తున్నారు.ఈ భూమికి పక్కనే లేఅవుట్ వేసిన ఓ రియల్టర్ అధికార బలంతో అర్చకుల నుంచి దొంగచాటుగా అగ్రిమెంట్ చేయించుకున్నాడు. అనంతరం తన లేఅవుట్‌లో కలిపేసేందుకు అనువుగా మట్టితో ఫిల్లింగ్ చేసి గ్రావెల్‌తో రోడ్లు ఏర్పాటు చేసి పలు కొబ్బరి మొక్కలు నాటాడు. దీనిపై ఫిర్యాదులు అందడంతో దేవదాయశాఖాధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఫిల్లింగ్ పనులను నిలిపివేయించారు. కొంత మట్టిని, ఊర్లో నుంచి ప్రధాన రహదారికి ఈ భూమిలో నుంచి అక్రమంగా వేసిన దారి మార్గాన్ని తొలగించారు. దీనిపై ఈనెల 9న దేవుడి భూమి ఆక్రమణ పేరుతో ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడింది. కొన్నిరోజులకు రియల్టర్ మళ్లీ దేవదాయ భూమిలోకి మట్టిని తోలి పూడ్చిపెట్టాడు. దారి మార్గాన్ని యథావిధిగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూమి పర్యవేక్షణకు అధికారులు తూరంగి శివాలయం ఈవో జి.శివబాబుకు సింగిల్ ట్రస్టీ బాధ్యతలు అప్పగించారు. రియల్టర్ ఆగడాలపై మళ్లీ ఫిర్యాదులు వెళ్లడంతో ఈవో శనివారం సిబ్బందిని, కొంతమంది కూలీలను వెంటబెట్టుకుని అక్కడకు వెళ్లారు. దారి మార్గాన్ని మూసేందుకు ప్రయత్నించగా కొందరు స్థానికులు అడ్డుకున్నారు. దారిని మూసివేస్తుండడంపై వారు అభ్యంతరం తెలిపారు. దేవుడి భూమిలో అక్రమంగా మట్టి ఫిల్లింగ్ చేసి గ్రావెల్ రోడ్లు వేసినవారిపై ముందుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలోనేఉన్న బొగ్గవరపుసత్రం భూమిలో ఆక్రమ నిర్మాణాలను తొలగించాలని పట్టుబట్టారు. దీంతో ఈవో, ఇతర సిబ్బంది వెనుదిరిగారు. రియల్టర్‌తో అక్రమ లీజు ఒప్పందాన్ని వెంటనే రద్దుచేసుకోవాలని ఈవో శివబాబు అర్చకులను ఆదేశించారు.



ఆలయ భూమిలో దారి మార్గాన్ని మూసేస్తున్న ఈవో శివబాబు







జై..జై గణేశా

ధవళేశ్వరం రథం వీధిలో కాణిపాకం వినాయకుడి ఆకారంతో నీటిలో ఏర్పాటు చేసిన 10 అడుగుల గణనాథుడి విగ్రహం

సామర్లకోట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో శ్రీనివాసుడి ఆకారంలో ఏర్పాటు చేసిన 12 అడుగుల గణపతి

మండపేటలో కొలువైన త్రిముఖ గణనాథుడు

ధవళేశ్వరం పెన్నింటి వారి వీధిలో శనివారం రాత్రి సరస్వతి పూజ చేసి.. గణపతికి వేడుకుంటున్న చిన్నారులు

బిక్కవోలుకు శనివారం భక్తజనం పోటెత్తారు.. 1100 ఏళ్ల కిందటి భారీ గణనాథుడి చెవిలో కోర్కెలు చెప్పి తీర్చమని వేడుకున్నారు.

ఆర్టీషీ..ఛాన్స్!

ఆర్టీసీ ప్రగతి రథ సారథులుగా అతివలు

అమ్మాయిలకో అవకాశం..ఆర్టీసీలో అన్ని విభాగాల్లోనూ మహిళలు ఉన్నారు.. ఒక్క డ్రైవింగ్ విభాగంలో తప్ప.. ప్రస్తుతం ఆ విభాగంలోనూ యువతులకు అవకాశం ఇవ్వనున్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాకు ఐదుగురికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.. ఆ లెక్కన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 మందికి అవకాశం దక్కనుంది. ఇంకెందుకు ఆలస్యం ఆర్టీసీ శిక్షణ తీసుకోండి.. మీరూ డ్రైవర్లుగా మారిపోండి..

- 15 మంది యువతులకు అవకాశం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉచిత శిక్షణ

అమలాపురం రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో పురుషులతో సమానంగా మహిళలు కండక్టర్లుగా పనిచేస్తున్నారు. త్వరలో పురుషులకు సమానంగా మహిళా డ్రైవర్లు రానున్నారు. ఈ మేరకు తొలుత ఎస్సీ కార్పొరేషన్ ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీసీ సంస్థ నిర్వహించే డ్రైవింగ్ స్కూల్స్‌లో జిల్లాల వారీగా మగువలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎస్సీ అభ్యర్థులకు హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. తొలి విడతలో జిల్లాలో షెడ్యూల్డు కులాలకు చెందిన ఐదుగురు పురుషులతో పాటు తొలిసారిగా ఐదుగురు మహిళలకు హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ శిక్షణ అందిస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి తెలిపారు. ఆసక్తి గల పురుష అభ్యర్థులతో పాటు స్త్రీలు సైతం సెప్టెంబరు 5వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



శిక్షణకు నిబంధనలు ఇలా..

ఆర్టీసీ సిబ్బంది హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ శిక్షణ ఇస్తారు. కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. అభ్యర్థులు విధిగా లైట్ మోటారు వెహికల్ లైసెన్స్ తీసుకుని ఏడాది పూర్తయి ఉండాలి. హెవీ డ్రైవింగ్ లెర్నర్ లైసెన్స్ కలిగి ఉండాలి. కనీస వయసు 20 ఏళ్లగా నిర్ధారించారు. పురుష అభ్యర్థులతో సమానంగా ఆయా ఆర్టీసీ డిపోలోని డ్రైవింగ్ కళాశాలలోనే మహిళా అభ్యర్థులు శిక్షణ పొందాలి. 40 రోజుల శిక్షణలో థియరీతో పాటు ప్రాకికల్స్ ఉంటాయి. మహిళా అభ్యర్థులు ఖాకీ ప్యాంటు, షర్టు ధరించాలి. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆర్టీసీ సంస్థ సర్టిఫికెట్లు అందజేస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఆర్టీసీ సంస్థ డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు. నోటిఫికేషన్ వచ్చే వరకు ఆర్టీసీలో రోజువారీ వేతనం విధానంలో పనిచేయడానికి సైతం అవకాశం ఉంటుంది.

దరఖాస్తులు ఇలా...

కార్పొరేషన్ (కాకినాడ)/ ముమ్మిడివరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జిల్లాకు ఐదుగురు పురుషులు, ఐదుగురు స్త్రీలకు మొత్తం 30 మం దికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ (హెచ్‌ఎంవీ) ఉచిత శిక్షణ నిమిత్తం సెప్టెంబర్ 5వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత తెలి పే జిరాక్స్, ఆధార్ కార్డు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ (ఎల్ఎంవీ) లైసెన్స్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్టీసీ నిబంధనలకు అంగీకారం, కులధ్రువీకరణ పత్రం దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా జతపరచాలన్నారు. కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షెడ్యూల్డుకులాల సహకార సంఘం లిమిటెడ్, ప్రగతి భవన్ కాకినాడకు సెప్టెంబరు 5వ తేదీ 5 గంటలలోపు స్వయంగా గానీ, పోస్టల్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.సుధారాణి,సెల్ 93989 07208, 62818 17023 సంప్రదించాలన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి):ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక నేడు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మండపేటలో జిల్లా టెన్నికాయిట్ అధ్యక్షురాలు అప్పసాని కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కోశాధికారి ఎస్ఎం రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మూడు విభాగాలకు సంబంధించి టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నామన్నారు. సబ్ జూనియర్ విభాగం క్రీడాకారులు 2011జనవరి1 తరువాత పుట్టి ఉండాలన్నారు. జూనియర్ విభాగం 2007 జనవరి 1 తరువాత పుట్టి ఉండాలన్నారు. స్త్రీ. పురుషులు విభాగం వయసుతో సంబంధం లేకపోయినా పాల్గొనే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డ్, ప్రోపెర్ యూనిఫామ్‌తో హాజరుకావాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు సెప్టెంబర్ నెలలో మండపేటలో జరుగనున్న రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ లో పాల్గొంటారని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కోశాధికారి రామారావు తెలిపారు. ప్రతిభను బట్టి అక్టోబర్ 8 నుంచి 12 వరకు ఉత్తరప్రదేశ్ నోయిడాలో జరుగనున్న జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికవుతారని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. వివరాలకు 9705551345 ఈ నెంబర్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

సామర్లకోట వీబీఆర్ఐ జేడీగా డాక్టర్ షానిలాకుమారి

సామర్లకోట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండో వెటర్నరీ బయోలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ జాయింట్ డైరెక్టర్‌గా ప్రకాశంజిల్లా ఒంగోలు ఏడీడీఎల్ గా పనిచేస్తున్న డాక్టర్ షానిలాకుమారిని పదోన్నతిపై బదిలీచేస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ జీవో ఆర్‌టీ నెంబరు 306 పేరిట ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఉత్తర్వుల ప్రకారం సోమవారం సామర్లకోట కు చేరుకుని వీబీఆర్‌ఐలో జేడీగా బాధ్యతలు స్వీకరించ నున్నారు. గత జూన్ నెల వరకూ జేడీగా పనిచేసిన డా క్టర్ రత్నకుమారి దీర్ఘకాలపు సెలవుపై వెళ్లడంతో వీబీఆర్‌ఐలో ఏడీగా వ్యవహరిస్తున్న డాక్టర్ శ్రీనివాసు ఇన్‌చార్జి జేడీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు సోమవారం జేడీగా షానిలాకుమారి బాధ్యతలు స్వీకరించనున్నట్లు వీబీఆర్‌ఐ అధికారులు తెలిపారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు బారులుతీరిన భక్తులు

భక్తజన సంద్రం.. వెంకన్న క్షేత్రం

- వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
- స్వామివారి ఆదాయం రూ.67.48లక్షలు

ఆత్రేయపురం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్ర పుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వా మివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు.భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్ర దర్శనలు నిర్వహించారు. ఆలయంలో వివిధ విభాగాలను ఉపకమిషనర్ పరిశీలించారు. వివిధ సేవలద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.67.48లక్షలు లభించినట్లు ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో శృంగారవల్లభస్వామి

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతి శృంగారవల్లభస్వామి క్షేత్రానికి శనివారం సుమారు 8వేల మందికి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రూ.2,36,023 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

ఆరుగురు ఎంపీడీవోలకు పదోన్నతులు

సామర్లకోట, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో వివిధ మండ లాల్లో ఎంపీడీవోలుగా పనిచేస్తున్న ఆరుగురికి డీఎల్‌డీవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి, సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ కేవీస్వీ ప్రసాదరావు అందించిన సమాచారంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డీఎల్‌డీవోలుగా పదోన్నతులు పొందిన వారిలో పెద్దాపురం ఎంపీడీవో డి.శ్రీలలిత, కరప ఎంపీడీవో ఎం. అనుపమ, ఈటీసీ సీనియర్ ఫ్యాకల్టీ ఎస్.సుబ్రహ్మణ్యశర్మ, రావులపాలెం ఎంపీ డీవో ఈ.మహేశ్వరరావు, మారేడుమిల్లి ఎంపీడీవో తూతిక శ్రీనివాస విశ్వనాధ్, గృహ నిర్మాణమంత్రివద్ద ఓఎస్‌డీగా పనిచేస్తున్న డాక్టర్ ఎన్.ప్రకాశరావులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53మంది ఎంపీడీవోలకు డీఎల్‌డీవోలుగా పదోన్నతులు లభించినట్లు రాష్ట్ర నాయకులు ప్రసాదరావు తెలిపారు. వీరికి పదోన్నతులతో పోస్టింగ్‌లు ఎక్కడెక్కడ ఇచ్చేది మరో మూడు రోజులలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రానున్నట్లు తెలిపారు.

ఈ-క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి

- టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించిన వ్యవసాయశాఖ కమిషనర్

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 30(ఆంధ్ర జ్యోతి): కాకినాడజిల్లాలో ఈ-క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని రాష్ట్రవ్యవసాయశాఖ కమిషనర్ డిల్లీ రావు ఆదేశించారు. శనివారం ఆయన జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. నెలరోజుల సమయంలో నిర్ధేశించిన టార్గెట్ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయశాఖ పరిధిలో ఉన్న 2లక్షల 25వేల ఎకరాలతోపాటు ఉద్యానశాఖ పరిధిలో ఉన్న 75వేల ఎకరాల పంటపొలాలను ఈ-క్రాప్ బుకింగ్ చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే పంటల బీమా, రాయితీలు, నష్టపరిహారం, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పొందాలంటే ఈ-క్రాప్‌లో నమోదు తప్పకుండా చేయాలన్నారు. దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు విజయ్‌కుమార్, ఇతర వ్యవసాయశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ప్రవహిస్తున్నంత కాలం

ఎస్పీబీ పాట వినిపిస్తూనే ఉంటుంది

- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి
- ఎస్పీ శైలజ, సుధాకర్ దంపతులతో కలిసి ధవళేశ్వరంలో విగ్రహావిష్కరణ

ధవళేశ్వరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గోదావరి ప్రవహిస్తున్నంతకాలం ఎస్పీబాలసుబ్రహ్మణ్యం పాట ప్రపంచమంతా వినిపిస్తూనే ఉంటుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి అన్నారు. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ ఎదురుగా ఉన్న పార్కులో గాన గంధర్వుడు ఎస్పీబీ నిలువెత్తు విగ్రహాన్ని గాయని ఎస్పీ శైలజ, నటుడు శుభలేఖ సుధాకర్‌తో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల శనివారం ఆవిష్కరించారు. ఇదే పార్కులో ఘంటసాల విగ్రహాన్ని గతంలో ఎస్పీబీ ఆవిష్కరించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా పేర్కొంటూ త్వరలో రాజమహేంద్రవరంలో ఆయన విగ్రహాన్ని నెలకొల్పుతామని ప్రకటించారు. ఈ సందర్భంగా శుభలేఖ సుధాకర్, ఎస్పీ శైలజ మాట్లాడుతూ గోదావరి తీరాన ఆయన విగ్రహావిష్కరణ ఇంత ఘనంగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఘంటసాల విగ్రహానికి నివాళులర్పించారు. అంతకుముందు వీరికి సర్కిల్ ఎస్ఈ కె.గోపీనాథ్, రాకా రమణ, డాక్టర్ కంటే వీరన్నచౌదరి, యర్రమోతుధర్మరాజు,తిరుమల కృష్ణమోహన్, గ్రంధి జగన్నాథం, ఏడుకొండలు స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, సీసీసీ ఛానల్ ఎండీ కొండలరావు, విగ్రహదాతగాలి సుబ్బరాజు మాట్లాడారు.రాకా, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గౌరీశంకర్, తాతారావు, రామరాజు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న గోరంట్ల

ఎస్పీ బాలు స్మరణ సంగీత విభావరి

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో శనివారం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సంస్మరణార్థం సంగీత విభావరి జరిగింది. ముందుగా రాజమహేంద్రవరం డాక్టర్స్ కిడ్స్ సమర్పించిన బాలరామాయణం ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. శుభలేఖ సుధాకర్, ఎస్పీ శైలజ దంపతులు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఉండవల్లి అరుణ్‌కుమార్, అల్లు బాబీ, గాలి సుబ్బరాజు, వేగిశెట్టి కోదండరామయ్య, కంటే వీరన్నచౌదరి, రాకా అధ్యక్షుడు జీవీ రమణ, ఎస్పీ బాలు స్నేహితుడు జీవీ మురళి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎస్పీ బాలు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సంగీత విభావరిలో గాయకులు తమ పాటలతో అలరించారు.



ఆనం కళాకేంద్రంలో ఆకట్టుకున్న రాజమహేంద్రవరం డాక్టర్స్ కిడ్స్ బాలరామాయణం ప్రదర్శన



సంగీత విభావరిలో పాట పాడుతున్న ఎస్పీ శైలజ

పిఠాపురం పాదగయ క్షేత్రంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ పూజలు

పిఠాపురం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని పాదగయ క్షేత్రాన్ని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు సందర్శించారు. పట్టణంలోని పాదగయలో కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, అష్టాదశ శక్తి పీఠాల్లో దశమశక్తి పీఠం అధిష్ఠాన దేవతైన పురుహూతికా అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రప్రాశస్త్యం గురించి వేదపండితులు వివరించి ఆశీర్వచనాలు పలికారు. డిప్యూటీ స్పీకర్‌ను ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల ఫొటోలను అందజేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం కుక్కుటేశ్వరస్వామి, శక్తిపీఠాన్ని దర్శించుకున్నానని, ఇప్పుడు మరలా ఆభాగ్యం కలిగిందని తెలిపారు. అంతకుముందు పిఠాపురం పర్యటనకు వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకు ఘనస్వాగతం లభించింది. అనఘా దత్తక్షేత్రంలో టీడీపీ నాయకులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో పాదగయ మాజీ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్, ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ సోము సత్యనారాయణ, టీడీపీ ఫ్లోర్‌లీడర్ అల్లవరపు నగేష్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్, కొరుప్రోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.




పాదగయ క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, గణపతి సచ్చిదానందస్వామిజీని దర్శించుకున్న దృశ్యం

ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తెలిపారు. క్షేత్రంలో ఉన్న మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ, చాతుర్మాస్యవ్రత దీక్షలో ఉన్న ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థస్వామిజీలను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన నడుస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రధాని వచ్చినా ఎంపీగా నా నియోజకవర్గానికి రాలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితిలేదన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్‌ను సత్కరించారు.



పిఠాపురంలో భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణ చేస్తున్న మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ

అహాన్ని వీడకుంటే పతనం తప్పదు

- మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ

పిఠాపురం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మనిషి అహాన్ని వీడకుంటే పతనం తప్పదని, అహాన్ని వీడితే బ్రహ్మను చేరుకునేశక్తి మానవుడికే ఉందని మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ తెలిపారు. పిఠాపురం పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ అనఘా దత్త క్షేత్రంలో పీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామిజీ నిర్వహిస్తున్న చాతుర్మాస్య వ్రత దీక్షా మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణ చేశారు. డబ్బుపై ఆశ వదులుకోవాలని, కుటుంబంపై ప్రేమ చూపాలన్నారు. లోకం మీద ఆశలతో ఆధ్యాత్మిక భావనను విడనాడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ఈ భూమి మీద అన్ని జీవులు తలదించుకుని నడుస్తాయని మనిషి మాత్రమే తలెత్తుకుని నడుస్తాడని తెలిపారు. తాను ఎక్కడి నుంచి వచ్చాడో తెలుసుకునే శక్తి ఒక్క మానవుడికే ఉందని చెప్పారు. సాధన, తపస్సు ద్వారా మాత్రమే పరబ్రహ్మ స్థితికి చేరుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు భారీగా తరలివచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ 2025-28కి గాను ఎలెక్షన్ ఆఫీసర్‌గా రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ కె.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా కె.ఎస్ శ్రీపతి, వైస్ ప్రెసిడెంట్‌గా సర్ఫరాజ్‌నవాజ్, సెక్రెటరీగా నక్కా వెంకటేష్ జాయింట్ సెక్రెటరీగా లలిత కుమార్, కోశాధికారిగా గరగా అప్పారావు, కౌన్సిలర్‌గా నిమ్మల సత్యానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ సెక్రటరీ పి.సత్యనారాయణ, మాజీ రంజీ క్రీడాకారుడు అహ్మద్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాదగయలో వ్యవసాయశాఖ కమిషనర్, కలెక్టర్ పూజలు



పిఠాపురం పాదగయ క్షేత్రంలో వ్యవసాయశాఖ కమిషనర్ డిల్లీరావు, తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ ప్రశాంతిలకు స్వామి, అమ్మవార్ల ఫొటోను అందజేస్తున్న ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్

పిఠాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని వ్యవసాయశాఖ కమిషనర్ డిల్లీరావు, తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ ప్రశాంతిలు శనివారం సందర్శించారు. పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు, వేదపండితులు క్షేత్రప్రాశస్త్యాన్ని వివరించి ఆశీర్వచనాలు పలికారు. కమిషనర్, కలెక్టర్‌లను పాదగయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహనశ్రీనివాస్ శేషవస్త్రాలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్రవర్షిణి ఉన్నారు.

మళ్లీ నిరాశేనా..?



- సెప్టెంబర్ రేషన్‌లోనూ కందిపప్పు లేనట్టే!
- పేదలు బయట కొనుక్కోవాల్సిందేనా?
- నోరుమెదపని పౌరసరఫరాలశాఖ అధికారులు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అవును! పేదోళ్లు.. అప్పు చేసి 'పప్పు' కూడు తినాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఆకాశ్నంటుతున్న కందిపప్పు ధరే దీనికి కారణమని తెలుస్తోంది. మరోవైపు రేషన్ దుకాణాల ద్వారా అందజేసే కందిపప్పు సెప్టెంబర్ నెలలోనైనా ఇస్తారో! లేదో! అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఐదు నెలలుగా కందిపప్పు చేతికి చిక్కడం లేదు.. నేటికి అందడం లేదని కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో అరకొరగా అందిన కందిపప్పు కూటమి ప్రభుత్వంలో ఆచూకీ లేకుండా పోయిందంటున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పేదలకు నిత్యావసరాలైన బియ్యం, చక్కెర, పామాయిల్‌తో పాటు కందిపప్పును సబ్సిడీపై అందజేస్తోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 15వేల మంది రేషన్‌కార్డుదారులు ఉన్నారు. కాకినాడ జిల్లాలో 6 లక్షల 54 వేల మంది రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి నెలకు 300 మెట్రిక్ టన్నులు కందిపప్పు కేటాయించాలి. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 3 లక్షల 75 వేల రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి 200 మెట్రిక్ టన్నులు, తూర్పుగోదావరి జిల్లాలో ఐదు లక్షల రేషన్ కార్డులకు 300 మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలి. మొత్తంగా మూడు జిల్లాలు కలిపి 800 మెట్రిక్ టన్నులను ప్రభుత్వం సరఫరా చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొంతకాలం క్రమం తప్పకుండా కందిపప్పు అందించినా.. ఐదు నెలలుగా సరఫరా నిలిపివేసింది. అమరావతిలో కందిపప్పు టెండర్లు ఖరారు కాకపోవడం వల్లే సరఫరా నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కందిపప్పు ధర కిలో రూ.120 నుంచి రూ.140 మధ్యలో ఉంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీపై కిలో కందిపప్పు రూ.67కే అందించాలి. ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో హోల్‌సేల్‌గా కొంటే కిలో రూ.వందకు లభించే అవకాశం ఉంది. రేషన్ డీలర్లు ప్రతి నెలా 20వ తేదీలోపు డీడీలు తీసి, తమ పరిధిలోని కార్డుదారులకు అవసరమైన బియ్యం, కందిపప్పు, పంచదార తదితర సరుకులు దిగుమతి చేసుకుంటారు. కొన్ని నెలలుగా డీలర్లు డీడీలు తీస్తున్నా పౌరసరఫరాల శాఖ మాత్రం అవసరమైన మేరకు కందిపప్పు సరఫరా చేయడం లేదు. ఇక జిల్లాల్లోని ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం ఏ ఒక్క ఎంఎల్ఎస్ పాయింట్‌లోనూ కందిపప్పు నిల్వలు లేవు. రేషన్‌షాపులు, ఎంఎల్ఎస్ పాయింట్లలో కందిపప్పు నిల్వలు నిండుకోవడంతో కార్డుదారులు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక నెల కందిపప్పు ఇస్తే రెండు నెలలు కోత విధించేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక క్రమం తప్పకుండా పంపిణీ చేసినా.. ఐదు నెలలుగా సరఫరా కావడం లేదు. అయితే సెప్టెంబర్ నెలలో కూడా కందిపప్పు సరఫరాకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు లేవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రేషన్ డీలర్లను కూడా కందిపప్పునకు సంబంధించి డీడీలు తీయాలని ఈ నెల కూడా సమాచారం రాకపోవడంతో సెప్టెంబర్ నెలలోనూ కందిపప్పు లేనట్టేనని తెలుస్తోంది.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ..
కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలువురికి అవకాశం

పిఠాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మరో నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోగా అందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లానుంచి పలువురికి అవకాశం లభించింది. ఏపీస్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలం అమీనాబాదుకు చెందిన వంకా కొం డబాబును నియమించారు. ఈయన జనసేన పార్టీకి చెందినవారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా టీడీపీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం నియోజకవర్గానికి చెందిన దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ముమ్మిడివరం నియోజకవర్గానికి చెందిన విత్తనాల నాగశ్రీనివాస్ నియమితులయ్యారు. ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్‌గా జనసేన పార్టీ నుంచి కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన శిరంగు శ్రీనివాసరావు, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన కొమాముల తిరుమలకుమార్ (టీడీపీ) నియమితులుగా కాగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన సలాది పట్టాభిరామయ్య (టీడీపీ), తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గానికి చెందిన కూచిపూడి ఉదయభాస్కర్ (టీడీపీ) నియమితులయ్యారు.

ఈ-సేవతో కోర్టు సేవలు మరింత సులభం

రాజమహేంద్రవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఈ-సేవ కేంద్రాల ద్వారా ప్రజలు కోర్టు సేవలను మరింత సులభంగా పొందడానికి వీలు కలుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని తూర్పుగోదావరి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ-సేవా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా న్యాయవాదులు వారి వృత్తిలో సమర్థతను పెంపొందించుకోవచ్చన్నారు.

ఉరకలెత్తుతున్న గోదావరి ప్రవాహం

- ధవళేశ్వరం వద్ద రాత్రి 8.35 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- 11.75 అడుగులకు చేరిన నీటి మట్టం
- 10,00,1410 క్యూసెక్కులు దిగువకు విడుదల
- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- 48 అడుగుల దిశగా పెరుగుతూ 47.70 అడుగుల వద్ద నిలకడగా కొనసాగుతున్న నీటిమట్టం



కాటన్ బ్యారేజీ నుంచి సముద్రంలోకి ప్రవహిస్తున్న వరద నీరు

ధవళేశ్వరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో ధవళేశ్వరంవద్ద గోదావరి ఉరలెత్తుతూ సముద్రం వైపు ప్రవహిస్తోంది. శనివారం తెల్లవారుజామున మూడుగంటల నుంచి క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం గంటలకు ఒక్క పాయింట్ చొప్పున పెరుగుదల నమోదు చేసుకుంటుంది. శనివారం ఉదయానికి కాటన్ బ్యారేజ్ ద్వారా 7,62,218 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తుండగా రాత్రి 8.35 గంటలకు నీటిమట్టం 11.75 అడుగులకు చేరడంతో ఫ్లడ్ కంజర్వేటర్ శ్రీనివాసరావు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ సమయంలో 10,00,1410 క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తోంది. ఇదే ఒరవడి కొనసాగితే ఆదివారం నాటికి మరో 2లక్షల క్యూసెక్కుల వరకు ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఎగువన భద్రాచలంవద్ద క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం శనివారం రాత్రి 7గంటలకు రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో 47.70 అడుగుల మధ్య నిలకడగా కొనసాగుతోంది.

● ఎగువ నీటిమట్టాలు ఇవే..

రాత్రి ఏడు గంటల సమయానికి ఎగువన కాళేశ్వరంవద్ద నీటిమట్టం 12.510 మీటర్లుగా నమోదు కాగా పేరూరు వద్ద 16.760 మీటర్లు, దుమ్ముగూడెం వద్ద 12.900 మీటర్లు, భద్రాచలం వద్ద 47.70 అడుగులు, కూనవరం వద్ద 18.970 మీటర్లు, కుంట వద్ద 10.200 మీటర్లు, పోలవరం వద్ద 12.220 మీటర్లు, రాజమహేంద్రవరం రైల్వే బ్రిడ్జి వద్ద 15.850 మీటర్లుగా నీటిమట్టం నమోదైంది.

● 8 రోజుల వ్యవధిలో రెండోసారి..

గత ఎనిమిది రోజుల వ్యవధిలో గోదావరి ధవళేశ్వరం వద్ద ప్రమాద హెచ్చరిక స్థాయిలో ప్రవహించింది. ఈనెల 21వ తేదీ ఉదయం 6గంటలకు నీటిమట్టం 11.75 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయింది. ఆపై 20 గంటల వ్యవధిలో నీటిమట్టం 13.75 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యింది. ఆపై నీటిమట్టం తగ్గడంతో 23వతేదీ ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక, రాత్రి 2వ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. వారం రోజులు నీటిమట్టం పెరుగుతూ.. తగ్గుతూ ప్రవహించి శనివారం రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరికకు చేరుకుంది.

క్రమంగా పెరుగుతున్న శబరి

- లోతట్టు ప్రాంతాల్లో చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్ పర్యటన



నాటు పడవపై ప్రయాణిస్తున్న పీవో శుభం నొఖ్వాల్

చింతూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): శబరి నదికి మళ్లీ వరద పెరుగుతోంది. శుక్రవారం అర్ధరాత్రి చింతూరు వద్ద నీటిమట్టం 28 అడుగుల మేర ప్రవహించగా, శనివారం సాయంత్రం తిరిగి 33 అడుగులకు చేరుకుంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే భద్రాచలం వద్ద 47.6 అడుగుల మేర గోదావరి ప్రవహిస్తోంది. అక్కడ గంటకు అంగుళం మేర ఉధృతి పెరుగుతోంది. కూనవరం వద్ద గోదావరి శబరికి ఎగపోటు నివ్వడంతో శబరి తిరిగి పెరగడం మొదలైంది. దీంతో ఒడిశా జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలన్ని హుటాహుటిన లోతట్టు ప్రాంతాన్ని దాటించి గమ్యస్థానానికి పయనమయ్యాయి. ఇక జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల ప్రజల అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయి. చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్ శనివారం నాటు పడవపై సోకిలేరు దాటి ఏజీ కొడేరు వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించారు.

మోతుగూడెం: ఇటీవల కురుస్తున్న వర్షాలకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుండటంతో క్రమంగా నీటినిల్వలు పెరుగుతున్నాయి. బలిమెల జలాశయం దిగువన ఉన్న గుంటవాడ (సీలేరు), డొంకరాయి జలాశయాలకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. బలిమెల జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1516 అడుగులు. ఇక్కడ 127.70 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు, ఎగువన ఉన్న జోలాపుట్ నుంచి పదివేల క్యూసెక్కుల చొప్పున నీటిని బలిమెలకు విడుదల చేస్తుండంతో పాటు నదీ పరీవాహక ప్రాంతాల వాగుల నుంచి కూడా మరో 11వేల క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో బలిమెలకు మొత్తం 21వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో శనివారం నాటికి బలిమెలలో 1481.20 అడుగులకు నీటిమట్టం చేరింది. అలాగే డొంకరాయి జలాశయం 1032.10 అడుగులకు చేరింది. మరో 4.40 అడుగుల నీటిమట్టం పెరిగితే నీటిని దిగువకు విడుదల చేయాల్సి ఉంటుందని జెన్‌కో అధికారులు తెలిపారు.

తలకు గాయమై ఏడో తరగతి విద్యార్థిని మృతి



మృతి చెందిన దివ్యతేజ

- మారేడుమిల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘటన
- హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై బంధువులు, ఆదివాసీ సంఘాల ఆందోళన

మారేడుమిల్లి/రంపచోడవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని తలకు గాయమై శనివారం మృతి చెందింది. మండలంలోని చట్లవాడ పంచాయతీ గొందివాడ గ్రామానికి చెందిన చెదల ధర్మారెడ్డి, వెంకటలక్ష్మిల కుమార్తె దివ్యతేజ(11) మారేడుమిల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం వసతి గృహంలోని మరుగుదొడ్ల వద్ద కాలు జారి పడిపోవడంతో తలకు గాయమైంది. ఆ సమయంలో విద్యార్థినిని సిబ్బంది పట్టించుకోకపోవడంతో శనివారం ఉదయానికి అపస్మారక స్థితికి చేరుకుంది.తోటి విద్యార్థులు గమనించి సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో స్థానిక పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. ఆపై మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

చర్యలు చేపట్టే వరకూ పోస్టుమార్టం వద్దు

సమాచారం అందుకుని రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వచ్చిన విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులకు పలు ఆదివాసీ, గిరిజన సంఘాలు బాసటగా నిలిచాయి. గాయపడిన బాలికను సిబ్బంది పట్టించుకోకపోవడంతో సకాలంలో వైద్యం అందక తమ కుమార్తె మృతిచెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహిస్తామని పోలీసులు చెప్పగా విద్యార్థిని మృతికి కారణమైన అందరిపై చర్యలు తీసుకునే వరకూ పోస్టుమార్టం జరగనివ్వబోమని బాధిత బంధువులు, ఆదివాసీ నాయకులు ఆందోళనకు దిగారు. డీఎస్పీ ప్రశాంతకుమార్ అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. అనంతరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం చేరుకోగా ఆయన్ను ముట్టడించి నిలదీశారు. దీంతో మారేడుమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఏం జరిగిందో తెలుసుకుందామని పీవో చెప్పగా తామూ వస్తామని చెప్పి పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆందోళనకారుల డిమాండ్లకు పీవో అంగీకరించకపోవడంతో తిరిగి రంపచోడవరం చేరుకుని ఆందోళన చేపట్టారు. తదుపరి ఆందోళనకారులతో డీఎస్పీ చర్చలు జరపడం, డిమాండ్లకు ఐటీడీఏ అంగీకరించడంతో ఆందోళనను విరమించారు. అప్పటికే పొద్దుపోవడంతో శవపంచనామా, పోస్టుమార్టమ్‌లను ఆదివారం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కాగా విద్యార్థిని మృతిపై విచారణకు సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ అధ్యక్షతన ఐదుగురు అధికారుల కమిటీని నియమించినట్టు పీవో ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని మృతికి కారణంగా వార్డెన్ ఎస్.సీతమ్మను సస్పెండ్ చేశారు. బాలిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు అంగీకరించి తక్షణ సాయంగా రూ.50 వేలు అందజేశారు. విద్యార్థిని మృతికి కారణమైన వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.అలాగే విద్యాలయంలోని ప్రైవేటు నర్సును తొలగిస్తున్నట్టు పీవో తెలిపారు.

కళ్లలో కారం చల్లి..బంగారు నగలు చోరీ

ఐ.పోలవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఇంట్లో టీవీ చూస్తున్న వృద్ధురాలి కంట్లో కారం చల్లి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దోచుకుపోయారు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రుపాలెంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. భర్త గాదిరాజు సత్యనారాయణరాజు గదిలో నిద్రిస్తుండగా, భార్య కృష్ణవేణి టీవీ చూస్తున్న సమయంలో కళ్లల్లో కారం చల్లి ఆమె మెడలోని నాలుగు కాసుల బంగారు గొలుసును దుండగులు దోచుకెళ్లారు. ఆ ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే నివాసముంటున్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తులు బైక్‌పై పరారయ్యారు. బాధితుల ఫిర్యాదుతో ఎస్ఐ రవీంద్రబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

పెద్దాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళుతున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన పెద్దాపురం మండలం ఉలిమేశ్వరం-చదలాడ రోడ్డులో శనివారం జరిగింది. కాండ్రకోట గ్రామానికి చెందిన ఒబిలిశెట్టి అమ్ములు తిరుపతి శృంగార వల్లభ స్వామి గుడికి వెళుతుండగా మార్గమధ్యలో ఓ దుండగుడు బెదిరించి మెడలో ఉన్న 4కాసుల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

150 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్

మోతుగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): డొంకరాయి ఎస్ఐ శివకుమార్‌కి వచ్చిన సమాచారం మేరకు మర్రిగూడెం శివారులో ఒడిస్సా రాష్ట్రానికి మూడు ప్లాస్టిక్ బస్తాలతో 150 కిలోల గంజాయిని తరలిస్తున్న వంతల బలరామును అదుపులోకి తీసుకున్నారు. వంతల బలరామును అరెస్ట్ చేశారు. సీఐ సీహెచ్ గోపాలకృష్ణ నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

జీవితాలను సోషల్ మీడియాలో పెట్టొద్దు



రాజమహేంద్రవరం సదస్సులో ప్రసంగిస్తున్న చైర్‌పర్సన్ శైలజ

- సురక్షితం మన చేతుల్లోనే..
- బాధ్యతనెరిగి నడుచుకోవాలి
- ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

రాజమహేంద్రవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): జీవితాలను తీసుకెళ్లి సోషల్ మీడియాలో పెట్టవద్దని మహిళా కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. మహిళల భద్రత, సంక్షేమం, హక్కులపై శనివారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రకాశనం అనంతరం ఆమె మాట్లాడుతూ సురక్షితం అనేది మన చేతుల్లోనే ఉందని, బాధ్యతనెరిగి నడుచుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల వల్ల ప్రేమలు, పెళ్లిళ్ల పెరిగాయని, అదే సమయంలో బాధితులుగా మారుతున్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలపై మౌనంగా ఉండడం సరికాదన్నారు.రిపోర్టు చేయాలన్నారు. అనకాపల్లి జిల్లాలో ఒక లెక్చరర్ విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం ఎప్పటి నుంచో జరుగుతున్నా ఒక విద్యార్థిని ధైర్యంగా ముందుకొచ్చి చెప్పడం వల్ల అక్కడితో ఆ అమానుషాన్ని అపగలిగామన్నారు. స్నేహంగా ఉండడం తప్పుకాదని, అదే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం ముఖ్యమన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులున్న చోట కచ్చితంగా అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఉండాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. పోష్ చట్టంపై కూడా అవగాహన ఉండాలన్నారు. శక్తి యాప్ ప్రతివాళ్ల సెల్‌ఫోన్‌లో ఉండాలన్నారు. భద్రతాపరమైన సమస్య ఉంటే 181, 112కి కూడా కాల్ చేసి చెప్పవచ్చన్నారు. వన్‌స్టాప్ సెంటర్లలో బాధిత మహిళలకు వసతి కల్పించడంతోపాటు కౌన్సెలింగ్ చేస్తారన్నారు. ర్యాగింగ్, పోక్సో వంటి కేసుల్లో నిందితుల పేర్లను ఆయా విద్యా సంస్థల వద్ద ప్రదర్శించడం మంచి ఆలోచన అని కలెక్టర్ ప్రశాంతిని ప్రశంసించారు. కమిషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఫొటోలను మార్ఫింగ్ చేస్తున్న కేసులు పెరుగుతున్నాయని, ఇటీవల ఇలాంటి ఘటనలో ఓ బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఏఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు శక్తి టీంలు పనిచేస్తున్నాయన్నారు. కళాశాలలతోపాటు మహిళలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. మహిళా పీఎస్ సీఐ మంగాదేవి, సైబర్ క్రైం ఎస్ఐ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ ఏపీకే ఫైల్స్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దన్నారు. స్టాప్ ఎన్‌సీసీఐ అనే వెబ్‌సైటు ద్వారా మార్ఫింగ్ ఫొటోలను తొలగించుకోవచ్చన్నారు. అనంతరం వివాహానికి ముందు కౌన్సెలింగ్ చేసే సెంటర్ల పోస్టర్‌ని చైర్‌పర్సన్ ఆవిష్కరించారు.

హోరాహోరీగా పవర్‌లిఫ్టింగ్ పోటీలు



అవార్డు అందుకుంటున్న శివకుమార్



అవార్డు అందుకుంటున్న అఖిల

- స్ట్రాంగ్ మెన్‌గా శివకుమార్
- ఉమెన్‌గా అఖిల
- మాస్టర్స్‌గా నాగేశ్వరరావు, అప్పన్న





అమలాపురం టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఒలింపిక్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో అమలాపురం దుడ్డువారి అగ్రహారంలోని ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల స్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బీవీవీ సత్యనారాయణ, ఎంవీ సముద్రం, వి.నరేష్, వి.గణేష్, డీఆర్కే నాగేశ్వరరావు, షేక్ వలీసాహెబ్, టి.జోసెఫ్‌లు వ్యవహరించారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఫైనల్స్ విజేతలను కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు ప్రకటించారు. స్ట్రాంగ్ మెన్ విన్నర్‌గా కాకినాడకు చెందిన కె.దుర్గాశివకుమార్, రన్నర్‌గా కాకినాడకు చెందిన కె.మోహన్‌లు నిలిచారు. స్ట్రాంగ్ ఉమెన్ విన్నర్‌గా రామచంద్రపురానికి చెందిన డి.అఖిలదేవి, రన్నర్‌గా అమలాపురానికి చెందిన వై.ఇందిర నిలిచారు. మాస్టర్స్ విభాగంలో స్ట్రాంగ్ మెన్ విన్నర్‌గా డి.నాగేశ్వరరావు (ద్రాక్షారామం), బి.అప్పన్న (అమలాపురం) టైటిల్స్‌ను దక్కించుకున్నారు. 66 కిలోల మహిళల విభాగంలో ఎస్.స్పందన (రాజోలు), 74కిలోల విభాగంలో పి.దీవెన (కాకినాడ), 83 కిలోల విభాగంలో డి.అఖిలదేవి (రామచంద్రపురం) విజేతలుగా నిలిచారు. సబ్‌జూనియర్స్ 53 కిలోల విభాగంలో పి.వీరేంద్ర (కాకినాడ), 59 కిలోల విభాగంలో జె.జితేంద్రదొర (అమలాపురం), 66 కిలోల విభాగంలో కె.సాయిమణికంఠ (కాకినాడ), 74 కిలోల విభాగంలో ఎంఎస్ విన్సెంట్ (జగ్గంపేట), 59కిలోల మెన్ విభాగంలో వై.రాజు (రాజమహేంద్రవరం), 66 కిలోల కేటగిరిలో ఎం.రాహుల్‌బాబు (అమలాపురం), 74 కిలోల విభాగంలో కె.దుర్గాసాయి కుమార్ (కాకినాడ), 83 కిలోల కేటగిరిలో కె.మోహన్ (కాకినాడ), 93 కిలోల విభాగంలో కె.సుధీర్ (మలికిపురం), 105 కిలోల విభాగంలో బి.అనూష్‌బాబు (మురమళ్ల), మాస్టర్స్ 83 కిలోల విభాగంలో డి.నాగేశ్వరరావు, బి.అప్పన్నలు ప్రథమస్థానాలు సాధించి విజేతలుగా నిలిచినట్టు ప్రకటించారు. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు యెనుముల కృష్ణపద్మరాజు, బాడీబిల్డింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మోకా వెంకటసుబ్బారావు, కల్వకొలను బాబు, అడపా వెంకటసుబ్రహ్మణ్యం, ఆశెట్టి ఆదిబాబు, ముమ్మిడి ప్రతాప్‌కుమార్ షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు.



నాగేశ్వరరావుకు మెమెంటో అందజేస్తున్న శ్రీరామచంద్రమూర్తి

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

పారిశుధ్య నిర్వహణ అధ్వానం

● పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం



కౌన్సిల్ సమావేశంలో సమస్యలు ప్రస్తావిస్తున్న కౌన్సిలర్లు

పిఠాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని, వీధులు మురికికూపాలుగా ఉంటున్నాయని టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో సభ్యు లు పారిశుధ్య నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాముడు శ్రీను, తలిశెట్టి వెంకటేశ్వరరావు, బోను దేవ, సోమరౌతు లలితాదేవి తదితరులు మాట్లాడుతూ ఎక్కడి చెత్త అక్కడే ఉం డిపోతున్నదని, డ్రైన్లలో పూడిక పేరుకుపోతోందని తెలిపారు. పట్టణమంతా ఇదే పరిస్థితి నెలకొందని చెప్పారు. రహదారులపై కుక్కలు, ఆవులు, గేదెలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, రాత్రయితే రోడ్లపై అడ్డంగా పడుకుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని తెలిపారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ జనాభా 1.50లక్షలకు చేరుకుందని, పారిశుధ్య సిబ్బంది మాత్రం 76 మందే ఉన్నారని తెలిపారు. జనాభాకు అనుగుణంగా శానిటేషన్ సిబ్బందిని పెంచేలా చూడాలని కోరారు. కౌన్సిలర్ బోనాసుల శివ మాట్లాడుతూ తాగునీటి ట్యాంకర్లు టైర్లు అరిగిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అమృత్ పథకం నిధులు ఎప్పుడు వస్తాయని ప్రశ్నించారు. కుళాయిలు లేకుండా పలువురికి పన్నులు వస్తున్నాయని లలితాదేవి, కోళ్ల బంగారుబాబు తెలిపారు. ఇంటిపన్నుల్లో డబు ల్ ఎంట్రీలు ఉన్నాయని చెప్పారు. వీటిని సరిచేయాలని డిమాండ్ చేశారు.

ఫ్లెక్సీలు తప్ప అభివృద్ధి ఏది

పట్టణంలో అభివృద్ధి జరిగినట్లు ఫెక్సీల్లో తప్ప ఎక్కడా కనబడటంలేదని వైసీపీ కౌన్సిలర్ పెదపాటి నాగేశ్వరరావు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిఠాపురం మునిసిపాలిటీకి ఎప్పుడు వస్తారని వైసీపీ కౌన్సిలర్లు నిలదీశారు. కనీసం పట్టణంలో అభివృద్ధి పనులు కూడా జరగడంలేదని విమర్శించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ నామ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

మారని మున్సిపల్ అధికారుల తీరు

● అధికారుల తీరుపై కౌన్సిలర్లు ధ్వజం



అధికారులతీరుపై ధ్వజమెత్తుతున్న కౌన్సిలర్లు

సామర్లకోట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మున్సిపల్ అధికారుల తీరు ఎంత మాత్రం మారడంలేదన్న ఆరోపణలతో పలువురు కౌన్సిలర్లు శనివారం జరిగిన సామర్లకోట ము న్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికా రులపై ధ్వజమెత్తారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. వీధిలైట్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి ప్రాధాన్యం గల అంశాలపై ప్రశ్నించినప్పటికీ వాటిని ఎంతమేర పరిష్కరించారో తెలియడంలేదని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. పల వార్డులలో అభివృద్ధి పనులకు చెందిన కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టకుండా తాత్సారం చేస్తున్నారని ప లువురు ఆరోపించారు. జాప్యం చేస్తున్న కాంట్రా క్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని కమీషనర్‌ను ప్రశ్నించారు. సమావేశం జరుగు తుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, ము న్సిపాలిటీకి చెంది జనరేటర్ సాంకేతిక లోపాలకు గురికావడంతో చీకటి హాలులో కౌన్సిలర్లు తమ తమ సెల్‌ఫోన్ల లైట్లు వెలిగించి కౌన్సిలర్లు నిరస న తెలిపారు. అనంతరం అజెండాలోని 7,12 అంశాలను ఆమోదించకుండా వ్యతిరేకత తెలిపారు. ఈసందర్భంగా జరిగిన చర్చలలో కౌన్సిలర్లు జాన్‌మోజెస్, ఆవాల లక్ష్మీనారాయణ, కరణం రాజ్‌కుమార్, జట్ల మోహన్, నేతల హరిబాబు, కాళ్ళ శ్యామల, సేపేని సురేష్, పాలిక కుసుమ, రెడ్నం సునీత, వారా పాప, కో-ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావులు పాల్గొన్నారు.

కరప ఎంపీడీవోకు పదోన్నతి



పదోన్నతి పొందిన ఎంపీడీవో అనుపమను అభినందిస్తున్న ఎంపీపీ, సిబ్బంది

కరప, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కరప ఎంపీడీవో మట్టపర్తి అనుపమ డీఎల్‌డీవోగా పదోన్నది పొందారు. ఈ సందర్భంగా స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం పలువురు నాయకులు, అధికారులు ఎంపీడీవో అనుపమను కలిసి పుష్పగుచ్ఛాలందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు, డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రాయి ప్రభాకరరావు, ఏవో బీఎల్ నరసింహం, పంచాయతీ కార్యదర్శులు పినిశెట్టి వీరభద్రరావు, బ్రహ్మానందం, వారిజ, దుర్గాప్రసాద్, ఉమామహేశ్వరి, తదితరులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గొర్రిపూడి యువకుల సత్తా



పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన గొర్రిపూడి యువకులు

కరప, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): అమలాపురంలో శనివారం జరిగిన నాలుగు జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కరపమండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన పలువురు యువకులు సత్తాచాటి ఆయా విభాగాల్లో పతకాలు సాధించారు. గ్రామానికి చెందిన జి.సాయిమణికంఠ పవర్ లిఫ్టింగ్ ఓవరాల్ విభాగంలో బంగారు పతకం, బ్రెంచ్ ప్రెస్‌లో వెండి పతకం సాధించాడు. పి.వీరేంద్ర కూడా పవర్ లిఫ్టింగ్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. వై.మహేష్ వెండి పతకం, పి.మణికంఠ వెండి, బెంచ్ ప్రెస్‌లో కాంస్య పతకం సాధించాడు. నాలుగు జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాల పంట పండించిన నలుగురు క్రీడాకారులను, వారికి తర్ఫీదునిచ్చిన కోచ్ జగన్‌ను ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, సర్పంచ్ కానూరి రమాదేవిశ్రీహరి, ఎంపీటీసీ పుణ్యమంతుల అన్నారం, జనసేన నాయకుడు అనుకుల రాంబాబు, గ్రామపెద్దలు, కరప మాజీసర్పంచ్ తాతీలు అభినందించారు.

విజయరాయుడుపాలెంలో దాహం కేకలు

● వారం రోజులుగా నిలిచిపోయిన తాగునీటి సరఫరా

కరప, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కరపమండలం విజయరాయుడుపాలెం గ్రామంలో వారం రోజులుగా తాగునీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం సీపీడబ్ల్యూ స్కీమ్ నుంచి ఈ గ్రామానికి తాగునీరు సరఫరా అవుతోంది. యండమూరు సత్రం దగ్గర మెయిన్ పైపు లైను పగిలిపోవడంతో విజయరాయుడుపాలెం, కొంగోడుతోపాటుగా కాజులూరు మండలంలోని జగన్నాధగిరి, తనుమళ్ల, పెనుమళ్ల, అంద్రంగి గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. వారం రోజులుగా తాగునీరు అందకపోయినా అధికారులెవరూ పట్టించుకోవడంలేదని వైసీపీ నాయకుడు నున్న వెంకటేశ్వరరావు ఆరోపించారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వి.వర్ధన్‌ను వివరణ కోరగా మెయిన్ పైపు లైను పగిలిపోవడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యిందన్నారు. గొల్లపాలెం ప్రాజెక్టు మొ త్తాన్ని ఆపి పగిలిన పైపులైనుకు మరమ్మతులు పూర్తిచేశామన్నారు. ఆదివారం నుంచి అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందిస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

ఏపీ ఖాదీ-విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్‌గా శ్రీనివాసరావు



సర్పవరం జంక్షన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఖాదీ-విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్‌గా కాకినాడ రూరల్ గంగనాపల్లికి చెందిన శిరంగు శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాసరావు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తనపై నమ్మకంతో ఖాదీవిలేజ్ బోర్డు డైరెక్టర్‌గా ఎంపికచేసిన ఎమ్మెల్యే పంతం నానాజీకి శ్రీనివాసరావుకృతజ్ఞతలు తెలిపారు.

ఖోఖో ఛాంపియన్ షిప్ ట్రోఫీ సాధించిన విద్యార్థినులు

కాకినాడ సిటీ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి) : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ ఆధ్వర్యంలో ఈనెల 29న విశాఖలో నూతన జిల్లాల ప్రాతిపదికన రాష్ట్రస్థాయిలో జరిగిన ఖోఖో ఛాంపియన్‌షిప్ బాలికల విభాగంలో కాకినాడజిల్లా ఖోఖో జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ జట్టులోని స్థానిక ఎంఎస్ నారాయణ జూనియర్ కాలేజీ ఇంటర్ రెండో ఏడాది విద్యార్థినులు దోమా నందిని, అనంతలక్ష్మి రూ.లక్ష నగదు బహు మతి, ట్రోఫీ అందుకున్నారు. ఈసందర్భంగా కాలేజీ కరస్పాండెంట్ ఎం.లక్ష్మి తులసి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాలేజీ డైరెక్టర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ విద్యార్థినులకు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ ట్రైనర్ ఏసు రాజు, ఎయిడెడ్ స్కూల్ రిటైర్డ్ టీచర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాస్ అక్షరాంధ్ర శిక్షణ తరగతులు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నగరంలో నూరుశాతం అక్షరాస్యత సాధించడం లక్ష్యమని కాకినాడ కమిషనర్ భావన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం స్మార్ట్ సిటీ హాల్‌లో 463మంది వలంటీర్ టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడతలో ఎంపికైన 4,634 మంది నిరక్షరాస్యులకు వీరాంతా విద్య అందించనున్నారు. టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శైలజ అధ్యక్షత మహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, నగరాన్ని నూరుశాతం అక్షరాస్యుల నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం అన్నారు. వయోజన విద్యాశాఖ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ ప్రతి వలంటీర్ రోజుకు ఒకగంటపాటు సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్య వయోజనులకు చదువు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా సీటీ మిషన్ మేనుజర్ డి.వెంకటరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

'స్వార్థాన్ని త్యజిస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు'

గొల్లప్రోలు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): స్వార్థానికి, ధర్మానికి మధ్య జరిగే యుద్ధమే మానవ జీవితమని, స్వార్థాన్ని త్యజిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త సుంకర రాజరాజేశ్వరీ స్వామిజీ తెలిపారు. గొల్లప్రోలులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద నిలిపిన సిద్ధి వినాయక నవరాత్రుల మండపం వద్ద కాకినాడకు చెందిన ఆధ్యాత్మికవేత్త రాజరాజేశ్వరీ స్వామిజీ రామాయణ ముఖ్య ఘట్టాలపై ప్రవచన కార్యక్రమాలు శనివారం రాత్రితో ముగిశాయి. అనంతరం రాజరాజేశ్వరీస్వామిజీని కమిటీ ప్రతినిధులు సత్కరించారు.

20టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

తాళ్లరేవు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం యానాం నుంచి తెనాలికి తరలిస్తుండగా సుంకరపాలెం సెంటరులో కోరింగ పోలీసులు, సివిల్ సప్లయ్ అధికార్లు శనివారం పట్టుకున్నారు. బియ్యం లారీను కోరింగ పోలీసుస్టేషన్‌కు తరలించి సీజ్‌చేశారు. డ్రైవర్ విప్పర్తి రామోహన్‌రావును అరెస్టు చేసినట్టు కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికార్లు, కోరింగ ఏఎస్ఐ సత్యనారాఆయణ పాల్గొన్నారు.

వైజాగ్ తరలివెళ్లిన జనసేన నాయకులు

సర్పవరంజంక్షన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): విశాఖలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేనతో సేనాని కార్యక్రమానికి శనివారం కాకినాడ రూరల్ నియోజవర్గం నుంచి 30 కార్లలలో జనసేనపార్టీ నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే పంతంనానాజీ పిలుపుతో గొడారిగుంట క్యాంపు కార్యాలయం నుంచి జనసేన పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పలు వాహనాల్లో విశాఖలో జరుగుతోన్న సేనతో సేనాని కార్యక్రమానికి వెళుతోన్న వాహనాలకు మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, పార్టీ నాయకులు శిరంగు శ్రీనివాసరావు, తాటికాయల వీరబాబు, పాండ్రంకి రాజు, పుల్ల శ్రీరాములు, గవర శ్రీరాములు, గోపు వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు మాదారపు తాతాజీ, కుడుపూడి బాలాజీ, బాటీ. సుభాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



వాహనాలలో తరలివెళుతున్న జనసేన నాయకులు, కార్యకర్తలు

వాడివేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం వాడివేడిగా సాగింది. మున్సిపల్ చైర్ పర్స న్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, అరెళ్ల వీర్రాఘవరావు, పప్పల దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ ఖజానాను ఖర్చు చెయ్యడానికి సీఎం పర్యటనను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా చేయని పనులకు బిల్లులు పెడితే సహించేది లేదన్నారు. జంగిల్ క్లియరెన్స్‌కు సంబంధించి చేయని పనులకు లక్షల్లో ఖర్చు చూపించారని మున్సిపల్ అధికారులు తీరును దుయ్యబట్టారు. బిల్లులు సరిచేసి తదుపరి సమావేశంలో క్షుణ్ణంగా బిల్లు పెట్టాలని, అప్పటివరకు అజెండాలోని మూడవ అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. మరిడమ్మ దేవస్థానం వద్ద ఉన్న మనోజీ చెరువు జంగిల్ క్లియరెన్స్‌కు, కొత్తపేట చెరువు వరకు, వేలు, ఏడీబీ రోడ్డు నుంచి గుర్రాల సెంటర్ వరకు, మరిడమ్మ దేవస్థానం నుంచి దర్గా సెంటర్ వరకు కొండయ్యపేట నుంచి ప్రసన్నాంజనేయ స్వామి గుడి, హెలిప్యాడ్ వద్ద లెవిలింగ్, జంగిల్ క్లియరెన్స్‌కు లక్షల్లో బిల్లులు పెట్టారని ఆరోపించారు. జంగిల్ క్లియరెన్స్ పేరుతో డబ్బులు మున్సిపల్ అధికారులు పక్కదారి పట్టించారన్నారు. దీనిపై మున్సిపల్ డీఈ ప్రకాశరావును కౌన్సిలర్లు నిలదీశారు. ఈ అంశాన్ని వాయిదా వేసి స్పష్టంగా చేసిన పనులతోనే బిల్లులు పెట్టాలని డిమాండ్ చేయడంతో ఈ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్ తులసీ మంగతాయారు ప్రకటించారు. అనంతరం పలుఅంశాలపై వాడివేడిగా చర్చ సాగింది. సాయి ప్రసాద్, కనకా మహాలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, కో-ఆప్షన్ స భ్యులు, వాసంశెట్టి గంగ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే రాజప్ప



సామర్లకోట మండలం వేట్లపాలెంలో మహిళలచే ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



సభలో మాట్లాడుతున్న కొండబాబు, నవీన్, రాజశేఖర్, తదితరులు

సామర్లకోట, ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలు అన్ని రంగాలలోనేగాకుండా ఆర్థికంగానూ అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో శనివారం మాజీ జెడ్పీటీసీ గుమ్మళ్ళ విజయలక్ష్మీరామకృష్ణ ఆధ్వర్యంలో స్త్రీశక్తి సంబరాలు నిర్వహించారు. వెలుగు ఏపీఎం జగదీశ్వరి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్త్రీ శక్తి పథకం పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల చిత్ర పటాలకు వెలుగు మహిళా సంఘాల సభ్యులచే పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలకు హామీఇచ్చిన రీతిలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలుచేసి మహిళల ముఖాలలో ఆనందాలు చూశామన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 48డ్వాక్రా సంఘాలకు రూ.7.48కోట్ల మేర రుణాల మంజూరుకు నమూనా చెక్‌ను మహిళలకు ఎమ్మెల్యే చినరాజప్ప అందజేశారు. అంతకుముందు స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో లబ్దిచేకూరుతుందని పేర్కొంటూ స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నుంచి డొక్కా సీతమ్మ కళ్యాణ మండపం వరకూ మహిళలచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోటకూర శ్రీనివాసు, రాజా సూరిబాబు రాజు, పాలకుర్తి శ్రీనుబాబు, అడబాల కుమారస్వామి, మునిరెడ్డి శ్రీరాములు, బీ.వెంకటరమణ, వెంకటరమణ, చీకట్ల వెంకటేష్, గోలి శ్రీరామ్ చౌదరి, చిల్లి వెంకటలక్ష్మి, పెంకే వెంకటేష్, పాలకుర్తి రవిబాబు, వెలుగు ఏపీఎం జగదీశ్వరి తదితర మహిళలు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకంతో మహిళల సాధికారిత

● సభలో కొండబాబు, నవీన్, రాజశేఖర్

కాకినాడ సిటీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : ఆడ బిడ్డలను, అక్క చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్ల నిలబడేలా చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, స్త్రీశక్తి పథకంతో మహిళల సాధికారిత సాకారమైందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకా లపై ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో స్థానిక పర్లోవపేటలో శనివా రం కాకినాడ సిటీ నియో జకవర్గ స్త్రీశక్తి సభ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మహిళల కు అమలుచేస్తున్న సంక్షే మాలపై పలువురు మహిళలు ప్రసంగించారు. అనంతరం చంద్ర బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఏడాదికాలంలోనే 90శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిం దన్నారు. సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథ కాలను అమలుచేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని అమలుచేసి నెలకు రూ.162 కోట్లు చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్లు భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడేవిధంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇచ్చామన్నారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం ద్వారా ప్రతిపేద కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. ఈ సభలో టీడీపీ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్లు తుమ్మల సునీత, గుజ్జు దుర్గ, నాయకులు గుజ్జు బాబు, కొపనాతి నాగకుమారి, కొల్లు కుమారి, వడిసెల దాలమ్మ, దేవు జయ లక్ష్మి, రిక్కా లక్ష్మి, నల్లూరి తులసి, మూగు చిన్ని, పీర్ల లక్ష్మీప్రసన్న, ముత్యాల రాణి, తిరిది ఎల్లయమ్మ, కలగా సువర్ణ, బుర్రా అప్పల నర సమ్మ, పెదపాటి కుమారి, బుంగా నూకా లమ్మ, డబ్బీరు జగదాంబ, వీరంరెడ్డి వెంకట లక్ష్మి, మారిశెట్టి రాజ్యలక్ష్మి, పట్నాల రాఘవ మ్మ, చెక్కా సత్యవతి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం

● ఎమ్మెల్యే కొండబాబు

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి):కాకినాడలో రోటరీక్లబ్, రోటరీ గోల్డెన్ జూబ్లీ సేవలు ప్రశంసనీయమని సీటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. తడాల బుజ్జి అధ్యక్షతన శనివారం రోటరీక్లబ్, రోటరీ గోల్డెన్ జూబ్లీ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీక్లబ్‌ల సేవలను ప్రశంసించారు. రోటరీబ్లడ్ బ్యాంక్ ద్వారా అనేక జీవితాలు కాపాడటం, పేద ప్రజలకు ఎక్స్‌రే సేవలు అందించడం వంటి కార్యక్రమాలను కొనసాగించాలంటూ ఆయన సూచనలు చేశారు. మహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు చేస్తున్న సేవలకు కొనియాడుతూ మహే ష్‌బాబుకు కూడా అభినందనలు తెలిపారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఉమెన్ ఎంపవర్మెంట్‌పై రోటరీ దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. అలాగే, రోటరీ క్లబ్ కాకినాడలో 12మంది మహిళలు సభ్యత్వం తీసుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రూ.30 లక్షల విలువ చేసే సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్, 15 లక్షల విలువచేసే కుట్టు మిషన్లు, స్పోర్ట్స్ కిట్టు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఎక్కువ మందిని రోటరీ క్లబ్‌కు కొత్తగా సభ్యులను ఆకర్షించడం, సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సెల్ రమేష్‌ని ఎమ్మెల్యే కొండబాబు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కొండబాబును కూడా ఘనంగా సత్కరించారు. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కృష్ణకుమార్, చైర్మన్ అహ్మద్, క్లబ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ నామన రమేష్, కమిటీ చైర్మన్ వరప్రసాద్ పాల్గొన్నారు.

చోరీ కేసులు చేధించిన పోలీసులకు ప్రశంసాపత్రాలు



గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణకు ప్రశంసా పత్రం అందజేస్తున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

గొల్లప్రోలు/ పిఠాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులు చేధించిన పోలీసులకు ప్రశంసాపత్రాలు లభించాయి. గొల్లప్రోలు పట్టణ శివారులోని చెందుర్తి రోడ్డులో మోటార్‌సైకిల్‌పై వెళతున్న రాజమహేంద్రవరం నగల దుకాణంలో పనిచేసే గుమస్తాపై దాడిచేసి దోపిడీ చేసిన 50.88 గ్రాముల బంగారం, 12.829 కిలోల వెండి, నగదును పోలీసులు విచారణజరిపి నిందితులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు చేసిన గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ, కానిస్టేబుల్ ఎం.శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ బిందుబాధవ్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అదే విధంగా పిఠాపురంలో ఆయిల్‌ప్యాకెట్లు లోడుతో ఉన్న లారీ, చికెన్ ఫీడ్‌లోడ్‌తో ఉన్న లారీలు చోరీకి గురికాగా, వీటిని ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి రికవరీ చేశారు. ఈకేసు దర్యాప్తు చేసిన కాకినాడ ఏఎస్పీ మనీష్‌దేవరాజ్ పాటిల్, పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్, పట్టణ ఎస్ఐ మణికుమార్, కానిస్టేబుల్ ఏ.వినోద్, హోమ్‌గార్డు టి.వీరబాబులను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

అంకిత భావం గుర్తింపునిస్తోంది : ఎస్పీ

కాకినాడ క్రైం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అంకిత భావం గుర్తింపునిస్తుందని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం కాకినాడ పోలీస్ కళ్యాణమండపంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధి అనేది సమాజానికి సేవ చేయడమే కాకుండా ప్రతిరోజు సాహసాన్ని, శక్తిని, అంకితభావాన్ని అలాగే నిబద్ధతతో కూడిన విధి నిర్వహణ అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్ పాటిల్, ఎస్‌బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, ఏవో ఎంఎస్ మూర్తి, సూపరింటెండెంట్ సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.



అడిషన్ ఎస్పీ భాస్కర్‌రావును సత్కరిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

పిల్లలు బడిలో ఉండాలి.. పనిలో కాదు

● నలుగురు వీధి బాలలను గుర్తించిన అధికారులు

సర్పవరం జంక్షన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాల్యంలో చిన్నారులు బడిలో ఉండాలి, పనిలో కాదని, అలాకాదని బాలకార్మికులను పనిలో పెట్టడం, భిక్షాటన చేయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావు హెచ్చరించారు. శుక్రవారం ఐసీడీఎస్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడరూరల్ మండలం రమణయ్యపేట శివారు కొత్తూరు సెంటర్‌లో వీధి బాలల గుర్తింపు కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన 4గురు వీధి బాలలను గుర్తించారు. వీరు తల్లిదండ్రులు జీవనోపాధి కోసం ప్లాస్టిక్ డబ్బాలు, సామాన్లు విక్రయం, గ్యాస్ స్టవ్ రిపేర్లు చేసుకుంటూ కొత్తూరులో నివాసం ఉండటాన్ని గుర్తించి, అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బాల కార్మికులను పనిలో పెట్టినా, భిక్షాటన చేయించినా చట్టరీత్యా నేరమన్నారు.తల్లిదండ్రుల సమ్మతితో స్థానికంగా ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో ఒకరు, జడ్పీ హైస్కూల్లో ఒకరు, ఇద్దరు బాలలను స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌లో చేర్పించినట్లు తెలిపారు. ఎక్కడైనా భిక్షాటన చేస్తున్న బాలలు కనిపిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంరక్షణ అధికారులు శ్రీనివాస్, జెవిజయ, సుధాకర్, శ్రీనివాస్, కార్మిక శాఖ ఏఎల్‌వో దుర్గారాణి, చినబాబు దుర్గాభవాని పాల్గొన్నారు.

రేపు వికాసలో జాబ్ మేళా

కాకినాడసిటీ, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): కాకినాడ వికాస ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె లచ్చారావు తెలిపారు. ఈజాబ్‌మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్ ఉత్తర్ణులైన 35 సంవత్స రాలోపు అభ్యర్థులు అర్హులన్నారు. సోమవారం ఉదయం 9గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంవద్దకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజరు కావాలన్నారు. సెల్:7799376222లో సంప్రదించాలన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రేషన్ బియ్యం పట్టివేత

తాళ్లరేవు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం యా నాం నుంచి తెనాలికి తరలిస్తుండగా సుంకరపాలెం సెంటరులో కోరింగ పోలీసులు, సివిల్ సప్లయ్ అధికార్లు శనివారం పట్టుకున్నారు. బియ్యం లారీను కోరింగ పోలీసుస్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. డ్రైవర్ విప్పర్తి రామోహన్‌రావును అరెస్టు చేసినట్టు కోరింగ ఎస్ఐ పి. సత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికార్లు, కోరింగ ఏఎస్ఐ సత్యనారాఆయణ పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



వడ్డిగూడెం-వీఆర్‌పురం మధ్యలో రోడ్డుపై చేరిన వరదనీరు

జలదిగ్బంధంలో వివిధ గ్రామాలు

వీఆర్‌పురం, అగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహానికి మండలంలోని వీఆర్‌పురం, చింతూరు ప్రధాన రహదారులైన కన్నాయి గూడెం, అడవి వెంకన్నగూడెం, వడ్డిగూడెం, వీఆర్‌పురం రహదారులపై వరదనీరు చేరడంతో మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించాయి. దీంతో అధికారులు వరద బాధితులను దాటవేసేందుకు ఇంజన్ బోట్లను ఏర్పాటు చేశారు. పోలవరం నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇస్తే ఈ కష్టాల నుంచి విముక్తి కలుగుతుందని వారంటున్నారు.

మురుమూరు వద్ద రహదారిపైకి వరదనీరు



మురుమూరు వద్ద రహదారిపై చేరిన వరదనీరు

ఎటపాక, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి మళ్లీ ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం రాత్రి వరకు 46 అడుగుల ఉన్న వరద ఉధృతి శనివారం మధ్యాహ్నాం వరకు నిలకడగా ఉండి, రాత్రికి 47.6 అడుగుల నీటి మట్టంతో స్వల్పంగా పెరుగుతోంది. దీంతో భద్రాచలం- కూనవరం రోడ్‌లో మురమూరు వద్ద వరదనీరు రహదారిపై చేరడంతో వాహన రాకపోకలు నిలిచాయి. నెల్లిపాక-వీరాయిగూడెం గ్రామాల మధ్యలో రహదారిపై వరదనీరు చేరి, ఈ రెండు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కూనవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో మూడోసారి వరద రావటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. యధావిధిగా మళ్లీ ఆయా గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. కూనవరంలో శనివారం సాయంత్రం గోదావరి 43 అడుగులకు చేరుకుంది కూనవరం కొండ్రజుపేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

లోతట్టు ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి

చింతూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వరదల కారణంగా రోజుల తరబడి మండలంలోని లోతట్టు గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్ పేర్కొన్నారు. శనివారం సీపీఎం మండల కమిటీ నేతృత్వంలో ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్‌ని కలిసి లోతట్టు వాసులు పడుతున్న అవస్థలపై వినతిపత్రం అందించారు. పీవోని కలిసిన వారిలో నాయకులు సీసం సురుష్, పొడియం లక్ష్మణ్, మొట్టుం రాజయ్య, కారం నాగేశ్వరరావు, కూర లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

అమ్మవారి దర్శనం నిలిపివేత

దేవీపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరద నీరు అధికంగా ఉండడంతో గొందూరు గ్రామంలోనున్న గండిపోశమ్మ అమ్మవారి ఆలయం, పరిసర ప్రాంతాలు బురద, వరద నీటితో నిండిపోయాయి. అమ్మవారి దర్శనాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి తిరిగి అనుమతించే వరకు ఆలయ పరిసర ప్రాంతాల వైపునకు రావద్దని వారు తెలిపారు.

పోలవరం సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లండి

కూనవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పోలవరం సమస్యను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని కూనవరం మండల దుర్గేష్ కి తెలిపారు. వైజాగ్‌లో జరుగుతున్న జనసేన పార్టీ సమావేశాల సందర్భంగా కూనవరం మండలం నుంచి జన సైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముంపు మండలాల సమస్యలను మంత్రికి వివరించారు. కార్యక్రమంలో కుంజా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టవర్ క్రేన్ ఆపరేటర్ మృతి

దేవీపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బీహార్ భీమామ్ గ్రామానికి చెందిన ఎమ్ డి తయాబ్ (38) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో టవర్ క్రేన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం కడుపులో నొప్పి రావడంతో పోలవరం సిహెచ్‌సికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్టు ఎస్ఐ షరీఫ్ తెలిపారు. కొంతకాలం నుంచి ఇక్కడ ప్రాజెక్టులో పని చేస్తున్నారని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థిని మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

రంపచోడవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మారేడుమిల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చెదల దివ్యజ్యోతి మృతిపై న్యాయ విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు పల్లాల అశోక్ డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

రంపచోడవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అకిసా డిమాండ్ చేశారు. శనివారం సాధన సమితి కమిటీ సభ్యులుగా పల్లాల లచ్చిరెడ్డి, యాట్ల విజయ, శీతంశెట్టి సీతారామరతిరెడ్డి, బోండ్ల వరప్రసాద్, నక్క శివబలరామకృష్ణ, బి.సత్యనారాయణమూర్తి, బదిరెడ్డి సూరిబాబు, ఎన్.బాలు, చోబ్రోలు వెంకటేశ్వరరావు, మద్దేటి అంజిరెడ్డి, సోడిశెట్టి వరకిరణ్, అడబాల బాపిరాజు, పీఆర్‌పీ శ్రీను, ఖాన్‌లను ఎన్నుకున్నారు. ఆదివారం రంపచోడవరంలో నిర్వహించే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

బాల్య వివాహాల నివారణపై గిరిజనులకు అవగాహన

అడ్డతీగల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డొక్కపాలెం గ్రామంలో స్థానిక న్యాయవాదులు కెయస్‌వి.రమణ, గౌరి శంఖర్ బాల్య వివాహల వల్ల జరిగే అనర్థాలపై వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్థానిక మేజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం వారం రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని కోర్టు అధికారులు తెలిపారు.

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు

రాజవొమ్మంగి ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కథలు చెపుతున్నారని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ , మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం రాజవొమ్మంగిలో వైసీపీ నేతలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, వైసీపీ మండలాధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో మహిళల దీపారాధన



ఎటపాక, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రుల్లో భాగంగా శనివారం రాత్రి గొందిరాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మహిళలు దీపారాధన నిర్వహించారు. అనంతరం మహిళలు, యువకులు భక్తి శ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. అనంతరం వినాయకునికి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గొంది నరేంద్ర, పాయం మాధవరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- తుని ఎమ్మెల్యే యనమల దివ్య
- తొండంగిలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్'
- స్త్రీశక్తి విజయోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యనమల దివ్య, చిత్రంలో ఎమ్మెల్యే సత్యప్రభ

తొండంగి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మహిళలను మహారాణులుగా తీర్చి దిద్దిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. శనివారం తొండంగిలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని వేలాదిగా తరలి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా ఆమె మహిళలతో కలిసి బస్సులో తొండంగి చేరుకున్నారు. మహిళల ఆనందోత్సాహాల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్రీశక్తి పథకాన్ని మహిళలు విజయవంతంగా వినియోగించుకుంటూ దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఇప్పటికే మహిళల కోసం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు తదదితర పథకాలను విజయవంతంగా అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలకు రూ.8.36కోట్ల చెక్కును అందించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం ద్వారా ప్రతి నెలా ఆదా అయ్యే సొమ్మును పిల్లల అవసరాలకు వినియోగించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం అమలు చేయనన్ని పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, తుని మున్సిపల్ చైర్మన్ నార్ల భువన సుందరి, మాజీ చైర్మన్ కుసుమంచి శోభారాణి, నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

సత్యదేవుడికి వేడుకగా తిరుచ్చి సేవ



అన్నవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సత్యదేవుడికి శనివారం తిరుచ్చిసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి,అమ్మవార్లను ప్రధానాలయం నుంచి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణలు, పండితుల మంత్రోచ్చారణల నడుమ తూర్పురాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. హారతులిచ్చి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

లియో క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

గండేపల్లి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం లియో క్లబ్ 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎంపిక జరిగిందని డిప్యూటీ ప్రొచాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాకినాడలయన్స్ క్లబ్‌అధ్యక్షులు, సభ్యులు హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. నూతన సభ్యులు లియో క్లబ్ ద్వారా సేవలు విస్తరింప చేయాలని కోరారు.

స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

తునిరూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి కుటుంబాలు స్వయం ఉపాధి వైపుగా నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందనిఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో హంసవరంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం రూపకల్పన చేసిన ఎగ్ కార్టును ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షురాలు తమరాన వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, టీడీపీ అంశవరం గ్రామ అధ్యక్షుడు కాలిపోయిన గంగారావుపాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యప్రభ పరామర్శ

రౌతులపూడి, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి):టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఎస్. అగ్రహారంలో ప్రమాదానికి గురైన బద్దాల శ్రీనివాసరావును, డీజే పురంలో ఇటీవల గింజాల లోవరాజు అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. లోవరాజు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆమె వెంట పల్లా సూరిబాబు, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్కరరావు, మాజీ సర్పంచ్ పైల సాంబశివరావు, పసగడుగుల రమణ తదితరులు ఉన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

శంఖవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ హాలులో వలంటీర్లకు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. వివిధ కారణాలతో విద్యకు దూరంగా ఉన్నవారిని ఉపాధి, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వలంటీర్లు శిక్షణ ఇస్తారని తెలిపారు. తమ పరిసర ప్రాంతాల్లో నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, ఉపాధి ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ తొట్టెల చోరీ ముఠా అరెస్ట్

గండేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రైతుల పొలాల దగ్గర పెటుకుంటున్న ట్రాక్టర్ తొట్టెలను దొంగతనాలకు పాల్పడుతున్న మాఠాను శనివారం గండేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. తాళ్లూరు, మురారి, అనకాపల్లిలో ట్రాక్టర్ తొట్టెలు దొంగతనానికి గురయ్యాయి. దీనిపై కేసులు నమోదు కావడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు శనివారం బి.రత్నరాజు, ఎం.శ్రీను, పి.తరుణ్, ఎం.వినయ్‌లను అరెస్టుచేసి వారి వద్ద నుంచి ట్రాక్టర్, మోటార్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. చోరీ సొత్తు విలువ రూ.5.25లక్షలుగా తెలిపారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టగా వారిని రిమాండ్ తరలించారని వివరించారు.

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

జగ్గంపేట, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): జగ్గంపేట బాలాజీనగర్‌లోని సౌభాగ్య అపార్ట్మెంట్‌లో వినాయక చవితి సందర్భంగా చిన్నారులు కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శన ఇచ్చారు. టీడీపీ మండల అధ్యక్షుడు జీను మణిబాబు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు జీనుమణి బాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజకవర్గ బీసీ నాయకులు పీలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

జగ్గంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక రావులమ్మనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 ట్రై సైకిళ్లను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జీను మణిబాబు తదితరులతో పాటు దివ్యాంగుల నాయకులు అప్పన్న పెద కాపు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, ఎంఈవో2 వై. అచ్చిరాజు, ఏపీవో ఎం.కుమార్ అన్నారు. లయన్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం ఉల్లాస్ అక్షరాంధ్రశిక్షణా తరగతులను ఎంపీడీవో ప్రారంభించారు. సమావేశంలో ఎంపీడీవో, ఎంఈవో2, ఏపీవోలు మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్, వెలుగు ఏపీఎం జి. శ్రీనివాసరావు, వెలుగు సీసీ వై.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్: ఎమ్మెల్యే దివ్య



తునిలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలతో మాట్లాడుతున్నా ఎమ్మెల్యే దివ్య

తునిరూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తుని పట్టణంలో 6నుంచి 10వ వార్డులకు సంబంధించి అమ్మాజీపేట సచివాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున పట్టణవాసులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుని పట్టణ సుందరీకరణతో పాటు లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తుని పట్నంలో రూ.40లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కొన్ని పనులు పూర్తిగా, మరికొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. పట్నంలో శానిటేషన్ మెరుగుకు రూ.70లక్షలు మంజూరు చేశామన్నారు. డంపింగ్ యార్డ్ కోసం 2.3ఎకరాల భూసేకరణకు కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. తుని పట్టణ అభివృద్ధిలో ఎంపీ ఉదయ శ్రీనివాస్ భాగస్వామ్యంతో అండర్ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని, నర్సింగ్ కాలేజీతో పాటు మరికొన్ని పథకాలను సాధించి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు యనమల రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, టీడీపీ పట్టణ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, మోత్కూరి వెంకటేష్, ఇనిగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, దంతులూరి శ్రీనివాసరాజు, అల్లు రాజు పాల్గొన్నారు.

సేనతో సేనాని సభకు తరలివెళ్లిన కార్యకర్తలు



కత్తిపూడి నుంచి తరలివెళుతున్న జనసేన నేతలు

శంఖవరం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జరిగే సేనతో సేనాని సభకు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో జనసేన కార్యకర్తలు తరలివెళ్లారు. పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ) ఆధ్వర్యంలో బస్సుల్లో సభకు వెళ్లారు. అన్ని గ్రామాల నుంచి జనసైనికులను తీసుకునివెళ్లామని ప్రోగ్రాం కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, పార్టీ మండల అధ్యక్షుడు గాబు సుభాష్ పేర్కొన్నారు. రెండు రోజుల సమావేశాలు ఆదివారం జరిగే బహిరంగ సభతో ముగుస్తున్నట్లు తెలిపారు. తలపంటి బుజ్జి, విజ్జేశ్వరరావు, కండిపల్లి ప్రవీణ్, గఫూర్, గౌతు బుజ్జి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సామగ్రి పంపిణీ



అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): చిన శంకర్లపూడి గ్రామంలో అగ్నిప్రమాద బాధితులకు శనివారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా స్మార్ట్ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్‌లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో వంట సామగ్రిని అగ్నిప్రమాద బాధితులు గొర్రిమరిడమ్మ, మానూరి రాజబాబు, ముతకల నాగేశ్వరరావు, పిరాటి అచ్చారావు, పిచారి అప్పారావు, పులగపూడిసత్య నారాయణ కుటుంబాలకు అందజేశారు. అలాగే బియ్యం, కూరగాయాలు, కిరాణా, వంట సామగ్రిని ఎమ్మెల్యే అందజేసి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, టీడీపీ కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, పార్టీ మండల అధ్యక్షుడు అమరాది వెంకట్రావు, సీనియర్ టీడీపీ నాయకుడు మిరియాల శ్రీను, గొంతిన సురేష్, వార్డుమెంబర్ దుర్గ, చెక్కపల్లి నవీన్, కొట్టేటి అబ్బులు, అడ్డాల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘ నాయకుడు సోమరాజు మృతి



ప్రత్తిపాడు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): పెద్దిపాలెం గ్రామ పంచాయతీ శివారు కిత్తమూరుపేట గిరిజన గ్రామంలో శనివారం ఆదివాసీ సంఘ నాయకుడు భూముల సోమరాజు(75) మృతి చెందారు. సోమరాజు కుటుంబాన్ని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుతగా బంగ్రరాజు పరామర్శించారు. సోమరాజు కుటుంబ సభ్యులు పెద్దిపాలెం మాజీ ఎంపీటీసీ భూముల నూకరత్నం, కుమార్తెలు కె.లక్ష్మి. ఎం.పార్వతిలను బంగార్రాజు ఓదార్చారు. గ్రామ ఆదివాసీ సంఘ అధ్యక్షుడు ఎం.చిన్నారావు, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ముర్ల మంగ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యుడు మానుకొండ లచ్చబాబు తదితరులు సోమరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రైతులకు అందుబాటులో యూరియా
ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. మండలంలోని చినశంకర్లపూడి గ్రామంలో శనివారం రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొమ్ముల కన్నబాబు, మిరియాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిత్తమూరుపేట, పెద్దిపాలెం బాధితులకు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు శనివారం రూ.10వేలు ఆర్థికసాయం అందించింది. మండలంలోని ధర్మవరంనకు చెందిన ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు కిత్తమూరుపేట వెళ్లి కారెం అర్జునుడును పరామర్శించి రూ.5వేలు అందించారు. పెద్దిపాలెం గ్రామంలో రాళ్ళ అప్పారావును పరామర్శించి రూ.5వేలు అందించారు. అనంతరం చినశంకర్లపూడి గ్రామంలో పిల్లా చిన్నను పరామర్శించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఏపూరి రామారావు, నానిపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీలకు పోలీసుల సూచనలు

తునిరూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గనణనాథుల విగ్రహాల నిమజ్జనానికి తుని పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట ఉన్న తాండవ నదిలో దోబీ ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తుని టౌన్, రూరల్ పోలీసులు తెలిపారు. తుని పట్టణం, తుని మండలం, కోటనందూరు, పాయకరావుపేట మండలాల నుంచి విగ్రహాలను తీసుకువచ్చి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలన్నారు. డీజే సౌండ్స్‌కు అనుమతులు లేవన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఊరేగింపు, నిమజ్జనాలు రాత్రి 10గంటలలోపు ముగించాలని పోలీసులు కోరారు.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

గండేపల్లి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాలలో కొత్తగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులతో పరిచయ కార్యక్రమం నిర్వహించామని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అన్నారు. డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్ పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ముగిసిన సదస్సు

గండేపల్లి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోరి ఈనెల 29,30వ తేదీల్లో హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన 2వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో విశిష్ట ప్రముఖులు డిప్యూటీ ప్రొచాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, వైస్-చాన్సలర్ డాక్టర్ ఎం.బి.శ్రీనివాస్, డాక్టర్ సూర్య శంకర్ దాస్‌లు విజ్ఞానదాయకమైన సందేశాలు అందించారు. ప్రపంచ పరిశోధకులు, పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ వ్యవస్థల భవిష్యత్తును రూపొందించడంలో ఇంటర్ డిసిప్లినరీ సహకారం, ఆవిష్కరణలు ప్రాముఖ్యం గురించి వివరించారు.

'ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి'

రౌతులపూడి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రత్తిపాడు వైసీపీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రౌతులపూడిలో శనివారం రాయినూకరాజు ఫంక్షన్‌హాల్‌లో వైసీపీ యువ నాయకుడు వాసిరెడ్డి జేమీల్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి శివకుమారి, జడ్పీటీసీ గొల్లు చిన్నదివాణం, వాసిరెడ్డి భాస్కరబాబు, పులిమధు, సురెడ్డి సాయి, పోలుపర్తి తాతాజీ, సర్నం శ్రీను, గోల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.